# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

శుక్రవారం - 19 - జూన్ - 2026 : పేజీలు 8


## స్టీమ్ ఇంజిన్ రైలులో ప్రయాణం ఎంతో ఆనందాన్ని, అనుభూతిని కలిగించింది

### ఎంపీ అంబికా దంపతులు



**అనంతపురం జూన్ 18 మనం న్యూస్ :** హిమాలయ పర్వతాల రాణిగా పేరుగాంచిన డార్జిలింగ్ లో చారిత్రాత్మక నిర్మించబడిన చారిత్రాత్మక రైల్వే మార్గంలో నేటికీ పరుగులు తీస్తున్న స్టీమ్ ఇంజన్ రైలులో ప్రయాణించడం ఆనందాన్ని మరుపురాని అనుభూతిని కలిగించిందని అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ దంపతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ రైల్వే మార్గం ప్రపంచంలోనే అత్యంత ఎత్తులో 7407 అడుగుల ఎత్తున నిర్మించబడిన చారిత్రాత్మక అరుదైన కట్టడం అని, అద్భుతమైన ప్రకృతి సోయగాల మధ్య జీవిస్తున్న

మిగతా 2లో

## ప్రతి ఒక్కరూ నిత్యం యోగా చేయాలి



- యోగా వల్ల ఆరోగ్యపరంగా, సామాజికంగా, వ్యక్తిగతంగా ఆత్మవిశ్వాసం పెంపొందడం లాంటి ప్రయోజనాలు ఉన్నాయి
- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్
- తాడిపత్రి పట్టణంలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో టూరిజం డెస్టినేషన్ యోగా సంబంధిత "యోగాంధ్ర" కార్యక్రమం నిర్వహణ.. పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, మార్కెట్ యార్డు చైర్మన్ భూమా నాగరాగిని

**అనంతపురం,కలెక్టరేట్ జూన్ 18 మనంన్యూస్ :** యోగాంధ్ర - 2026 కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా పర్యాటక శాఖ మరియు ఆయుష్ ఆధ్వర్యంలో తాడిపత్రి పట్టణంలోని టూరిజం డెస్టినేషన్ ఆధ్యాత్మిక ప్రాంతం, పర్యాటక స్థలమైన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో "యోగాంధ్ర" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ ఓ.ఆనంద్, మార్కెట్ యార్డుచైర్మన్భూమా నాగరాగిని, తదితరులు పాల్గొన్నారు. ఇందులో జిల్లా కలెక్టర్, మార్కెట్ యార్డు చైర్మన్, తదితరులు యోగాసనాలు చేసి అందరిలో స్ఫూర్తి నింపారు. యోగా మాస్టార్లు డా.ఏ. మురళీకృష్ణ, రవిప్రసాద్, గోవిందరెడ్డి, మమతా కర్నూలు, ఎం. రాజశేఖర్రెడ్డి, తిప్పయ్య అందరిచేత యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవంలోభాగంగాతాడిపత్రి పట్టణంలోని ఆధ్యాత్మిక ప్రాంతం, పర్యాటక స్థలమైన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో "యోగాంధ్ర" కార్యక్రమం నిర్వహించామన్నారు. యోగ మీద అందరికీ అవగాహన ఉండాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా జిల్లాలోని పర్యాటక ప్రాంతాలపై అవగాహన వచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. జిల్లాలో 25 లక్షల వరకు జనాభా ఉంటారని, యోగాను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని కోరుతున్నామన్నారు. యోగా వల్ల రకరకాల ప్రయోజనాలు ఉన్నాయని, ఆరోగ్య పరంగా, సామాజిక ప్రయోజనాలు, వ్యక్తిగతంగా ఆత్మవిశ్వాసం పెంపొందడం లాంటి ప్రయోజనాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరు కూడా యోగా చేయడం ప్రయత్నం చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కూడా యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా యోగాపై కాంపిటీషన్స్ చేపట్టడం జరిగిందని, దాంట్లో గెలిచిన వాళ్లందరిని కూడా రాష్ట్ర స్థాయి కూడా పంపించడం జరిగిందన్నారు. ఇదే కాకుండా సుమారుగా మూడు లక్షల మంది దాకా జిల్లా వ్యాప్తంగా యోగా మీద శిక్షణ కూడా చేస్తున్నామన్నారు. యోగా మీద అవగాహన కల్పించాలని శిక్షణ ఇస్తున్నామని, ఇందులో పాల్గొన్నట్లయితే వాళ్లు స్వయంగా వాళ్ల ఇంట్లో కూడా చేయడానికి అవకాశం ఉందన్నారు. కేవలం సమయం మాత్రమే కేటాయించి మన ఆరోగ్యాన్ని మెరుగు పరచుకునే ఒకే ఒక్క అవకాశం

మిగతా 2లో

### భూములిచ్చిన రైతులకు

## త్వరలోనే పరిహారం ఇస్తాం



పేరూరు ప్రాజెక్ట్ కు నీరందించే పరిటాల రవీంద్ర సాగునీటి పథకం కాలువ కోసం భూములిచ్చిన ప్రతి రైతుకు త్వరలోనే పరిహారం అందిస్తామని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన ఎమ్మెల్యే పరిటాల శ్రీరామ్, పరిటాల సునీతతో కలిసి రామగిరి, కనగానపల్లి మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు కార్యక్రమాల్లో పాల్గొంటూ బిజీ బిజీగా గడిపారు. ముందుగా కనగానపల్లి మండల కేంద్రంలోని రెడ్డివారి కుంట చెరువు మరమ్మతు పనులను పరిశీలించారు.

- పేరూరు ప్రాజెక్టు పరిశీలన సందర్భంగా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ హామీ
- ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్‌తో కలిసి నియోజకవర్గంలో విస్తృత పర్యటన
- ఆముదం విత్తనం వేస్తూ రైతులుగా మారిన కలెక్టర్, ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్
- రైతుల పొలాలు, నసనకోట ఎంజేపీ పాఠశాల పరిశీలన
- సేంద్రియ వ్యవసాయం పెరగాలి.. ప్లాస్టిక్ నిర్మూలన జరగాలన్న కలెక్టర్
- ఉదయం నుంచి సాయంత్రం వరకు సాగిన కలెక్టర్ పర్యటన



మిగతా 2లో

**అనంతపురం, జూన్ 18 మనంన్యూస్ :** ఈ చెరువు మరమ్మతులకు ఇప్పటికే 86లక్షలరూపాయలువిడుదల చేయగా.. ఈ పనులను కలెక్టర్, ఎమ్మెల్యే సునీత పరిశీలించారు. గతంలో

## జిల్లా కలెక్టర్ ఆదేశాలు భేఖాతార్... పుట్టలు పుట్టలుగా సమస్యలు




**డి.హీరేహాళ్, జూన్ 15 మనం న్యూస్ :** మండలంలోని నాగలాపురం గ్రామానికి చెందిన రైతులు తమ భూముల సమస్యల పరిష్కారం కోసం పలుమార్లు అధికారులను ఆశ్రయించినప్పటికీ ఫలితం శున్యమని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని సర్వే నంబర్ 81-సి నందు మొత్తం111.24 ఎకరాల భూమి ఉండగా, అది ఒకే ఎల్పీఎం నంబర్లో నమోదై ఉండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు తెలిపారు. ఈ సమస్య పరిష్కారం కోసం సర్వే అధికారులు,తహసీల్దార్ కు పలుమార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ ఎటువంటి చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు2023-24సంవత్సరంలో నిర్వహించిన రీ-సర్వేలో తమ భూములకు సక్రమంగా సర్వే నిర్వహించలేదని రైతులు పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న లోపాలను సరిదిద్దేందుకు ప్రత్యేక సర్వే నిర్వహించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గ్రామంలోని

- నాగలాపురం గ్రామ రైతుల వినతి పత్రానికి స్పందన కరువు.. ప్రత్యేక సర్వే నిర్వహించాలని డిమాండ్
- కోరుచున్న రైతు
- ఎవరికి చెప్పుకుంటే మా సమస్యలు తీరుతాయి... రైతుల ఆవేదన
- స్థాయి అధికారులు స్పందించి సమస్యను తీర్చాలి

సుమారు 70 మంది రైతుల్లో 60 మందికి పైగా రైతులు ఈ డిమాండ్‌కు మద్దతు తెలుపుతున్నట్లు గ్రామస్థులు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ రెవిన్యూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలని పలుమార్లు సమావేశాలు, వీడియో కాన్ఫిరెన్స్ లోను, అలాగే ఒక నెల నాలుగు వారాలు కార్యక్రమం ను నిర్వహించి నేరుగా రైతుల సమస్యల పట్ల క్షేత్ర స్థాయిలో సందర్శించి సమస్యలను పరిష్కరించాలని అదేశాలను డి. హీరెహాల్ రెవిన్యూ అధికారులు మాత్రం ప్రభుత్వం ఆశయాలను నీరు గారిస్తున్నారని వారు మండి పడుతున్నారు. కావున ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి రైతుల పట్ల వివ క్షతను వీడి న్యాయం చేయాలని కోరారు. ఈ విషయమై

మిగతా 2లో

## జాతీయ రహదారిపై కట్టుదిట్టమైన భద్రత ఉండాలి

### జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



**చిలమత్తూరు, జూన్ 18, మనంన్యూస్ :** జిల్లాలోని జాతీయ రహదారులపై కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు ఉండాలని సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశించారు. హిందూపురం సర్కిల్ పోలీసులతో కలిసి చిలమత్తూరు మండల పరిధిలోని జాతీయ రహదారి 44ను పరిశీలించారు. కోడూరు పాలసముద్రం మధ్య బుధవారం రాత్రి ఒక వాహనంలో తరలిస్తున్న పరుపులు దొంగతనానికి గురైయ్యాయి. ఈ విషయం ఎస్పీ దృష్టికి వెళ్లడంతో సీరియస్ గా తీసుకున్నారు. జాతీయ రహదారిపై భద్రత విషయంలో కఠినంగా ఉండాలని స్థానిక పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐలు అంజినేయులు, జనార్ధన్, ఎస్సై శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

# స్టీమ్ ఇంజిన్ రైలులో ప్రయాణం ఎంతో ఆనందాన్ని, అనుభూతిని కలిగించింది

ఇక్కడి ప్రజల జీవన విధానం ఎంతో స్ఫూర్తిదాయకంగా అనిపించిందని, క్లిష్టమైన వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటూ, ప్రధానంగా టీ తోటలు మరియు పర్యాటక రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారి కష్టజీవితం మనసును తాకుతుందని,అన్ని కష్టాలను ధైర్యంగా ఎదుర్కొంటూ, ప్రకృతిని ప్రేమిస్తూ,ఇక్కడికివచ్చే ప్రతియాత్రికుడినిఆత్మీయంగా ఆహ్వానిస్తూ చిరునవ్వు తో సేవలందించే వారి ఆతిథ్య భావం నిజంగా అభినందనీయం. డార్జిలింగ్ అందాలు మాత్రమే కాదు, ఇక్కడి ప్రజల ఆత్మీయత కూడా నా మనసులో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఎంపీ దంపతులు ఒక ప్రకటనలో తెలిపారు.




## జిల్లా కలెక్టర్ ఆదేశాలు భేఖాతార్... పుట్టలు పుట్టలుగా సమస్యలు

మండల తహసీల్దార్ సాకే శ్రీనివాసులును" మనం దినపత్రిక "వివరణ కోరగా, సమస్యపై స్పందించి నివేదిక సమర్పించాలని సర్వేయర్‌కు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. రైతుల సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని మనం కు వివరణ ఇచ్చారు.

## రాయదుర్గం టెక్స్ టైల్ పార్క్ కు సంబంధించి జిల్లా స్థాయి సమావేశం నిర్వహణ

**అనంతపురం, కలెక్టరేట్ జూన్ 18 మనంన్యూస్ :**
అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం రాయదుర్గం టెక్స్ టైల్ పార్క్ కు సంబంధించి నాలుగవ జిల్లా స్థాయి సమావేశం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రాయదుర్గం టెక్స్ టైల్ పార్క్ లో ఇప్పటి వరకు యూనిట్ల స్థాపన కొరకు ప్రయత్నించని యూనిట్ దారులకు చివరిసారిగా నోటీసులను జారీ చేయాలని, స్పందించని వారికి కేటాయించిన ప్లాట్లను రద్దుచేసి ఇంకెవరైనా యూనిట్ల స్థాపనకు ముందుకు వచ్చిన వారికి కేటాయించేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేసి రాబోయే జిల్లా స్థాయి సమావేశములో సమర్పించాలని జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారిని జిల్లాకలెక్టర్ఆదేశించారు. అదేవిధంగా ఆహుడా కార్యాలయములో ఏవైనాఅనుమతులుకావలసిఉన్నా ఆహుడాఅధికారులతో స్వయంగా చర్చించి త్వరితగతిన అనుమతులు ఇప్పించాలని జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి వరప్రసాద్, టెక్స్ టైల్ పార్క్ యూనిట్ దారులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పిలుస్తోంది

**నార్పల జూన్ 18 మనం న్యూస్** : మండలం పరిధిలోని దుర్గం అంగన్వాడీ కేంద్రం నందు గురువారం అంగన్వాడీ కేంద్రం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ భారతి, సూపర్వైజర్ మధుమాలిని హాజరయ్యారు. ఈకార్యక్రమంలో ప్రీస్కూల్‌నాకు కొత్తగా నమోదైన చిన్నారులకు అక్షరాభ్యాసాన్ని సిడిపిఓ భారతి చేయించారు. అంగన్వాడీ కేంద్రం ప్రయోజనాలను చిన్నారుల తల్లులు సద్వినియోగం చేసుకోవాలని సిడిపిఓ భారతితెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త బాలమ్మ, అంగన్వాడీ కేంద్రం సహాయకురాలు పెద్దక్క, చిన్నారుల తల్లులు హాజరయ్యారు.



# భూములిచ్చిన రైతులకు త్వరలోనే పరిహారం ఇస్తాం



చెరువు కట్ట తెగి పొలాలకు నష్టం వాటిల్లిందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా.. ఉపాధి హామీ పథకం కింద అక్కడ పనులు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రైతు శ్రీనాథ్ సాగు చేసిన వేరుసెనగ పంటను పరిశీలించారు. పంట ఎప్పుడు వేశారు.. ప్రస్తుతం ఎలా ఉంది.. దిగుబడి ఎంత వస్తుందన్నది తెలుసుకున్నారు. ఆ తర్వాత జీడిపల్లి రిజర్వాయర్ నుంచి – అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు (పేరూరు ప్రాజెక్ట్) వరకు జరుగుతున్న 54కిలోమీటర్ల పరిటాల రవీంద్ర సాగునీటి పథకం కాలువ పనులను పరిశీలించారు. వేపకుంట గ్రామ సమీపంలోని 32.2వ కిలోమీటర్ వద్ద ఈ పనులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ స్థానిక రైతులు పాల్గొన్నారు. అక్కడ పనుల పరిశీలన తర్వాత భానుకోట గ్రామ సమీపంలోని 30.6వ కిలోమీటర్ వద్ద అక్విడెక్ట్ పనులను చూశారు. పనుల పురోగతి గురించి తెలుసుకున్నారు. భూములిచ్చిన రైతులతో సమావేశమయ్యారు. అక్కడి నుంచి పేరూరు ప్రాజెక్టు వద్దకు వెళ్లారు. ప్రాజెక్టు మొత్తం కలియతిరుగుతూ మొత్తం అన్ని అంశాలు తెలుసుకున్నారు. రైతులతో సమావేశమయ్యారు. అక్కడి నుంచి రామగిరి మండలం దుబ్బార్లపల్లి గ్రామ సమీపంలో జరుగుతున్న పనులను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రామగిరి మండలం గురించి అద్భుతంగా వర్ణించారు. సూర్య వంశంలో పుట్టిన శ్రీరామచంద్రుని తరహాలో ఇక్కడ సోలార్ ప్రాజెక్టు ఉందని.. అలాగే హనుమంతుడు ఉన్నాడన్న విధంగా పవన విద్యుత్ ఉందని.. అలాగే బంగారం నిక్షేపాలు దాగి ఉన్న నేల ఇది అని వర్ణించారు. అయితే ఇలాంటి నేలలో సాగునీటి కొరత ఒక్కటి ఉందని.. దీనిని తీర్చడానికే పరిటాల రవీంద్ర సాగునీటి కాలువను చేపట్టారన్నారు. ఈ పనులు ఇప్పటికే 30శాతం పూర్తయ్యాయని.. రైతులకు ఇవ్వాల్సిన పరిహారం తొందర్లోనే అందుతుందన్నారు. రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా 30వేల ఎకరాలకు నీరు అందుతుందని.. అందుకే దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్టు చెప్పారు. అయితే ప్రాజెక్టు కోసం 2వేల ఎకరాలు అవసరం ఉందని.. ఇప్పటి వరకు 750ఎకరాలు మాత్రమే సేకరణ జరిగిందన్నారు. రైతులు ముందుకొచ్చి భూములు ఇవ్వాలని కోరారు. అలాగే డ్రిప్ కు ఎలాంటి కొరత లేదని గత ఏడాది 14వేల హెక్టార్లకు ఇచ్చామని.. ఈ ఏడాది 15వేల హెక్టార్లకు ఇస్తామని చెప్పారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఆ రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ నుంచే ఈ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చారన్నారు. పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీ మేరకు 804కోట్లతో ప్రాజెక్టు ప్రారంభించారన్నారు. కానీ గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం వలన పనులు ముందుకు సాగలేదని.. భూమిలిచ్చిన రైతులకు పరిహారం కూడా ఇవ్వలేదన్నారు. ఇన్నేళ్లైనా రైతులు ఎక్కడా ఆగ్రహించకుండా ఓపిగ్గా ఉన్నందుకు వారికి ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. కచ్చితంగా రైతులందరికీ పరిహారం ఇప్పిస్తామని.. త్వరలోనే ఈ ప్రాజెక్టును పూర్తి చేసి.. పరిటాల రవీంద్ర కల సాకారాన్ని చేస్తామని చెప్పారు.

రైతులుగా మారిన కలెక్టర్, ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్...రామగిరి, కనగానపల్లి మండల పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ రైతులుగా మారారు. కనగానపల్లి మండలం శివపురం గ్రామానికి చెందిన రైతు ఈడిగ వన్నూరప్ప వ్యవసాయ పొలంలో విత్తనం వేస్తూ రైతులుగా కనిపించారు. కలెక్టర్, శ్రీరామ్ తలపాగా చుట్టి.. పొలంలోకి దిగారు. వారిద్దరూ విత్తనం గొర్రు తోలగా ఎమ్మెల్యే సునీత ఆముదం విత్తనం వేశారు. రైతులు, అధికారులంతా దీనిని ఆసక్తిగా చూశారు. అనంతరం డీపీఎం లక్ష్మా నాయక్ ఆధ్వర్యంలో నసనకోట మరియు గంగంపల్లి గ్రామాల్లో నిర్వహించిన పెల్లెజేషన్ పీడీఎంఎస్ సోయింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతు శ్రీరాములు 5ఎకరాల్లో పెల్లెజెడ్ సోయింగ్ డెమో నిర్వహించారు. రైతులకు ఎల్–నినో వాతావరణ పరిస్థితులుకు చక్కటి పరిష్కారంగా పెలిటైజెడ్ పీడీఎంఎస్ ఉంటుందని కలెక్టర్ అన్నారు. అనంతరం రైతు లక్ష్మి పొలంలో 5 ఎకరాలలో పీడీఎంఎస్ సోయింగ్ చేశారు. ఆముదం, అనుములు, కందులు, సజ్జలు , అలసందలు , గోరుచిక్కుడు వంటి 25 రకాల బయోడైవర్సిటీ విత్తనాలకు బీజామృతంతో విత్తనశుద్ధి చేసి బంకమట్టి , ఘన జీవామృతం , బూడిదతో పెలిటైజెషన్ చేసిన విత్తన గుళికలు ఘన జీవామృతంతో కలిపి విత్తారు. రైతులంతా ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని సూచించారు. ఆ తర్వాత రామగిరి మండలం నసనకోట ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద ముత్యాలమ్మ మహిళా శక్తి – స్టీల్ రెంటల్స్ (భర్తన్ (స్టీల్) బ్యాంకు) ను ప్రారంభించారు. ప్లాస్టిక్ పేట్లు, గ్లాసుల స్థానంలో వీటిని వినియోగించేందుకు దీనిని తీసుకొచ్చారు. ప్లాస్టిక్ ను రూపు మాపే విధంగా స్టీల్ పాత్రల వినియోగాన్ని ప్రోత్సహించడం కోసమే దీనిని ప్రారంభించినట్టు చెప్పారు. ఇటీవల మనం తినే ప్రతి ఆహారాన్ని ప్లాస్టిక్ కవర్లలోనే తీసుకుంటున్నారని.. ఇది భవిష్యత్ లో తీవ్రమైన ప్రభావం చూపుతుందని కలెక్టర్ అన్నారు. కేవలం క్యాన్సర్ వంటివే కాకుండా జెన్యు పరంగా వచ్చే లోపాలు కూడా ఉంటాయన్నారు. అందుకే వీటి స్థానంలో స్టీల్ పాత్రలు తీసుకురావడం చాలా సంతోషంగా ఉందన్నారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ నసనకోట ముత్యాలమ్మ ఆలయానికి ప్రతి వారం వేలాది మంది భక్తులు వస్తుంటారని.. వారు తినేందుకు ఉపయోగించే ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు ఎక్కడపడితే అక్కడ వేయడం వలన ఇక్కడి వాతావరణమే దెబ్బతింటోందన్నారు. ప్రస్తుతం వాటిని పూర్తిగా పక్కన పెట్టి స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, సిల్వర్ వంట పాత్రలు వినియోగించాలన్నారు. ఇక్కడ దుకాణాదారులు, గ్రామస్థులు మహిళలకు సహకరించాలని సూచించారు. ప్లాస్టిక్ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం నసనకోట ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. ఎమ్మెల్యే సునీతతో కలిసి పాఠశాల మొత్తం కలియతిరిగారు. పాఠశాలలో ఉన్న సౌకర్యాలు, ఇందులో ఎమ్మెల్యే సునీత కృషి, ప్రోత్సాహాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్పొరేట్ కంటే ధీటుగా పాఠశాల ఉందన్నారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఆ తర్వాత విద్యార్థులతో కలిసి కలెక్టర్,ఎమ్మెల్యే సునీత ఆటలు ఆడారు. చల్లని సాయంత్రం వేళ అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థినిలు అంతా కలిసిపోయి.. క్రీడల్లో పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ నిత్యం యోగా చేయాలి

యోగా ద్వారానే దొరుకుతుందన్నారు. ఏదైనా ఒక క్రీడలను ఆడాలనా దానికి సంబంధించి అదనపు మెటీరియల్ అవసరం వస్తుందని, యోగా చేయడానికి అవేమి అవసరం లేదని, ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, దయచేసి ప్రతి ఒక్కరు కూడా ఈ ఐడివై ( ఐ డి వై ) క్యాంపెయిన్ లో భాగంగా పాల్గొనాలన్నారు. టూరిజం డెస్టినేషన్ మీద అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా 50 ప్రాంతాలను ఎంపిక చేయడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా టూరిజం డెస్టినేషన్ యోగా చేసేందుకు రెండు ప్రాంతాలను తీసుకోవడం జరిగిందన్నారు. తాడిపత్రి పట్టణంలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం, గుత్తి కోట లాంటి ప్రాంతాల్లో యోగా చేయడం ద్వారా ఈ ప్రాంతాల గురించి అందరికీ తెలిసే అవకాశం ఉంటుందన్నారు. తాడిపత్రిని టెంపుల్ సిటీ అంటారని, చాలా వరకు ప్రాచీనమైన దేవాలయాలు తాడిపత్రిలో ఉన్నాయని, ఇక్కడ యోగా చేసినట్లయితే ఖచ్చితంగా మిగిలిన వాళ్లకు దీనికి సంబంధించిన కొంత అవగాహన వస్తుందని, ఇలాంటి దేవాలయాలు ఇక్కడ ఉన్నాయని జనాలకి అవగాహన వస్తుందనే ఉద్దేశంతో ఇక్కడ చేయడం జరుగుతోందన్నారు. పురాతనమైన గుత్తి కోటలో కూడా ఈనెల 20వ తేదీన యోగా కార్యక్రమం చేపడుతామన్నారు. ఈ సందర్భంగా యోగా డే సంకల్పాన్ని యోగా మాస్టర్ అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఆర్డీఓ రామ్మోహన్, హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా టూరిజం అధికారి ఓబులమ్మ, యోగాంధ్ర జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ లాల్య నాయక్, ఆయుష్ వైద్యాధికారి డా.తిరుపతి నాయుడు, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, డ్వామా పిడి సలీం భాష, మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ, తహసీల్దార్ రవిచంద్ర, ఎంపిడిఓ చలపతి, డిఈ రాంప్రసాద్ రెడ్డి, ఏఈలు నాగేంద్ర, తేజ, ఏక్నాథ్, ఎంఈఓలు నాగరాజు, రామ గోవిందరెడ్డి, అధికారులు, అనధికారులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.



# సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



**పుట్టపర్తి, జూన్ 18 మనంన్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. పుట్టపర్తి మండలం పెడబల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు 40 శాతం సబ్సిడీతో విత్తన వేరుశెనగల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పాల్గొని రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. వ్యవసాయ రంగంలో సాంకేతిక విప్లవం తీసుకొస్తూ ఆంధ్రప్రదేశ్‌ను డ్రోన్ సిటీగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. హంద్రీ-నీవా ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలను రాయలసీమకు అందించి పుట్టపర్తి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల్లో 95 శాతం అమలు చేశామని, గత రెండేళ్లలో ప్రజలకు సుపరిపాలన అందించామని ఎమ్మెల్యే తెలిపారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు ఈ నెల 25వ తేదీ నుంచి 'ఇంటింటికి కూటమి ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అలాగే కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా జూన్ 19న పుట్టపర్తిలో విజయోత్సవ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఖరీఫ్ సీజన్‌కు 13,736 క్వింటాళ్ల విత్తన వేరుశెనగలను 40 శాతం సబ్సిడీతో రైతులకు అందిస్తున్నామని చెప్పారు. పెడబల్లి గ్రామంలో 334 మంది రైతులకు 111 క్వింటాళ్ల విత్తన వేరుశెనగలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 20న 'అన్నదాత సుఖీభవ' పథకంకింద రైతుల ఖాతాల్లో రూ. 7,000 చొప్పున జమ చేయనున్నట్లు వెల్లడించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 46 లక్షల మంది రైతులకు సుమారు రూ. 10 వేల కోట్లను అన్నదాతసుఖీభవపథకంద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. పుట్టపర్తి నియో జకవర్గంలో 45 వేల మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం రైతులు, మహిళలు, విద్యార్థులు, వృద్ధుల సంక్షేమానికి అనేకపథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలోసహకారసంఘం అధ్య క్షుడు విజయకుమార్, మాజీజెడ్పీటీసీశ్రీరాం నాయక్, వ్యవసాయ శాఖ ఏడీఏ కృష్ణ మీనన్, ఏవోలు శ్రీవాణి, నటరాజ్, సతీష్‌బాబు, ప్రజాప్రతినిధులు, రైతులు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు

- రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు కృషి
- పెడబల్లిలో సబ్సిడీ విత్తన వేరుశెనగల పంపిణీలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



# బెల్లాలచెరువులో కాఫీ విత్ క్యాడర్ కార్యక్రమం



**గోరంట్ల, జూన్ 18 మనంన్యూస్ :** గోరంట్ల మండలం పాలసముద్రం పంచాయతీ బెల్లాలచెరువుగ్రామంలోమాజీమంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.వి. ఉషశ్రీచరణ్ 'కాఫీ విత్ క్యాడర్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను, పార్టీ నాయకులు, కార్యకర్తలను కలిసి పలకరించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మాట్లాడిన ఉషశ్రీ చరణ్, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలయ్యాయని, రైతు భరోసా, పంట బీమా వంటి పథకాల ద్వారా రైతులకు అండగా నిలిచిన నాయకుడు జగన్ అని పేర్కొన్నారు. అదే సమయంలో, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపించారు. ప్రజల ఆశలను వమ్ము చేస్తూ అనేక వర్గాలను నిరాశకు గురి చేసిందని విమర్శించారు. అనంతరం సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించిన ఉషశ్రీచరణ్, ప్రతి ఓటరు తమ ఓటరు వివరాలను సరిచూసుకునిఅవసరమైనమార్పులు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, పాలసముద్రం పంచాయతీ ప్రజలు, బెల్లాలచెరువు గ్రామస్తులు పాల్గొన్నారు

- ఓటు హక్కు పరిరక్షణే ప్రజాస్వామ్యానికి బలమైన పునాది
- ప్రతి ఓటరు అప్రమత్తంగా ఉండాలి.. సర్‌పై అవగాహన పెంచండి.. ఓటరు వివరాలు సరిచూసుకోండి
- హామీలు మరిచిన కూటమి ప్రభుత్వం.. గ్రామ గడపగడపకు చేరిన ఉషశ్రీచరణ్



# లైబ్రరీ సైన్స్ సర్టిఫికేట్లపై అవాస్తవ ప్రచారాలపై ఖండన



**అనంతపురం, జూన్ 18 మనంన్యూస్ :** కొన్ని విశ్వవిద్యాలయాలు జారీ చేసిన లైబ్రరీ సైన్స్ సర్టిఫికేట్లను సామాజిక మాధ్యమాలు, యూట్యూబ్‌లలో "ఫేక్"గా పేర్కొంటూ చేస్తున్న ప్రచారాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాదెండ్ల బాబ్జీ, జిల్లా అధ్యక్షులు కటిక జయరాం సంయుక్త ప్రకటన విడుదల చేశారు. చర్చలో ఉన్న సర్టిఫికేట్లు అన్నీ విశ్వవిద్యాలయాలు అధికారికంగా జారీ చేసినవే అన్నారు. వీటి గుర్తింపు, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ నిబంధనలపై కేవలం పరి పాలనా పరమైన ప్రశ్నలు మాత్రమే ఉన్నాయి తప్ప.. ఇవి నకిలీవి కావన్నారు. యు జి సితన అధికారిక సమాచారంలో కేవలం యూనివర్సిటీల గుర్తింపు స్థితిని మాత్రమే పేర్కొంది తప్ప, ఎక్కడా వీటిని "ఫేక్" అని ప్రకటించలేదన్నారు. మనోభావాలు దెబ్బతీయవద్దని కోర్టులు, అధికారుల పరిశీలనలో ఉన్న ఈ అంశంపై తుది నిర్ణయం రాకముందే ఉద్యోగులను, అభ్యర్థులను "ఫేక్ సర్టిఫికేట్ హోల్డర్లు" గా చిత్రించడం అన్యాయం అన్నారు. మీడియా, సోషల్ మీడియా వేదికలు వాస్తవాలను ధృవీకరించుకున్న తర్వాతే వార్తలను ప్రసారం చేయాలని, ఉద్యోగుల గౌరవానికి భంగం కలిగించవద్దని కోరారు.

# బత్తలపల్లిలో ప్రారంభమైన మొహర్రం వేడుకలు

**బత్తలపల్లి, జూన్ 18 మనంన్యూస్ :** మొహర్రం వేడుకలు బత్తలపల్లిలో ప్రారం భమయ్యాయి. బుధవారం రాత్రి బొప్పేపల్లి పెద్ద కాశీంస్వామి ప్రథమ దర్శనం ఇవ్వగా గురువారం అగ్ని గుండాన్ని వెలిగించారు. మూడో రోజైన శుక్రవారం తెల్లవారుజాము నుండి నిత్య పూజ కార్యక్రమాలు జరుగుతున్నట్లు ఆలయ పెద్దలు పేర్కొన్నారు. ఈ మొహర్రం వేడుకలు గూగూడు తర్వాత బత్తలపల్లిలో అంగరంగ వైభవంగా జరుగుతాయి. అందుకు ఇప్పటికే గ్రామీణ సీఐ ప్రభాకర్ గౌడ్, ఎస్ఐ సోమశేఖర్ ఎలాంటి సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు కోసం చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కూడా ఆధ్యాత్మిక చింతనతో పండుగ ఉత్సవాలను జరుపుకోవాలని కోరారు. దర్శనం కోసం వచ్చే భక్తులు సమనయం పాటించి దర్శనాలు చేసుకోవాలన్నారు. గ్రామ పెద్దలుమాజీ ఎంపీపీ జక్కంపూటి సత్యనారాయణ, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు జక్కంపూటి పురుషోత్తం చౌదరి, జక్కంపూటి వెంకటేశ్వర(చిట్టి) చౌదరి నల్లజాల తిరుపాల్, తదితరులు పాల్గొన్నారు.





# కూడేరు గ్రామ రైతులకు రీ-సర్వే

**- రేపు పొలాల వద్ద హాజరుకావాలి - రీ సర్వే డిటి. ప్రసాద్**



**కూడేరు జూన్ 18 (మనంన్యూస్):** గ్రామ పరిధిలో జరుగుతున్న భూముల రీ-సర్వే ప్రక్రియలో భాగంగా, శుక్రవారం (19/06/2026) నాడు పలు సర్వే నంబర్లలో క్షేత్రస్థాయి పరిశీలన (గ్రౌండ్ ట్రూతింగ్) నిర్వహించనున్నట్లు రీ-సర్వే డిప్యూటీ తాసిల్దార్ (డిటి 14,000) ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. రేపు సర్వే జరగబోయే సర్వే నంబర్ల వివరాలు:సర్వే టీమ్ - 1: 586, 587, 588సర్వే టీమ్ - 2: 658, 649,650,651,655,656, 657పైసర్వేనంబర్లకుసంబంధించిన రైతులందరూ రేపు ఉదయాన్నే తమ పొలాల వద్దకు చేరుకుని, సర్వే బృందాలకు సరిహద్దులనుచూపించాల్సిందిగాకోరారు. రైతులుతమ వెంట తీసుకురావాల్సిన పత్రాలు:పట్టాదారు పాస్‌పుస్తకం నకలు (జెరాక్స్)అసైన్‌మెంట్ 'డి' పట్టా నకలుభూమికి సంబంధించిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ల నకళ్ళుఆధార్ కార్డు నకలు,ఫోన్ నంబర్ పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోకులం వివరాలుచుక్కల భూములైతే: గతంలో ఎన్‌ఓసి (ఎన్ఓసి) వచ్చి ఉంటే ఆ పత్రం, లేదా ఆర్‌హెచ్ (ఆర్ హెచ్)కాపీ,ఈసీ(ఈసీ - 1956 నుండి 2025 వరకు), రిజిస్టర్డ్ డాక్యుమెంట్ల నకళ్ళు. పట్టాదారు మరణించి ఉంటే: వారి మరణ ధృవీకరణ పత్రం (డెత్ సర్టిఫికెట్),కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం (ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్). వీటి ద్వారా వారసుల పేర్ల మార్పిడికి అవకాశం ఉంటుంది. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, రీ-సర్వే సిబ్బందికి సహకరించి భూ రికార్డులను సదరు చేసుకోవాలని డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

# గ్రంథాలయ కార్యదర్శికి సత్కారం



**అనంతపురం, జూన్ 18 మనంన్యూస్ :** జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి జె. శివప్రసాద్ ను పలువురు కవులు ఆత్మీయంగా సత్కరించారు. ఏపీ గ్రంథాలయ పరిషత్ పూర్వ సభ్యులు, కవి గుత్తా హరి సర్వోత్తమ నాయుడు ఆధ్వర్యంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలోని కవులు రచయితలను ప్రోత్సహించాలని కోరారు. సంస్థ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

# సబ్సిడీ వేరుశనగ పంపిణీ



**ఆత్మకూరు జూన్ 18 మనంన్యూస్ :** మండలపరిధిలోని ముత్తాల గ్రామంలో గురువారం ప్రభుత్వం సబ్సిడీతో అందజేస్తున్న విత్తన వేరుసెనగ కాయలను మండల కన్వీనర్ శ్రీనివాసులు రైతు సేవా కేంద్రం సిబ్బంది పంపిణీ చేశారు రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాపంపల్లి శ్రీనివాస్ రెడ్డి ముట్టాల సింగిల్ విండో ప్రెసిడెంట్ గంతి లింగన్న అశ్వర్థ నారాయణ చౌదరి గార్లదిన్నె గ్రామ కమిటీ అధ్యక్షులు రాముభాక రమేషు వెంకటం పల్లి రవీంద్ర గంతిరి స్వామి జయప్ప వెంకట్రాంరెడ్డి గ్రామస్థాయి లీడర్లు రైతులు ఆర్ బి కే సిబ్బంది పాల్గొన్నారు

# సనపలో బంగారం చోరీ



**ఆత్మకూరు జూన్ 18 మనంన్యూస్ :** మండల పరిధిలోని సనప గ్రామానికి చెందిన రైతు పోతుల ఇంట్లోచోరీ జరిగింది పోలీసులు తెలిపిన వివరాలమేరకు పోతులయ్య కుటుంబంతో కలిసివ్యక్తిగత పనుల నిమిత్తం వేరే గ్రామానికి వెళ్లారు రాత్రి సమయంలోదొంగలుపోతులయ్యాయి ఇంటితలుపులు పగలగొట్టి 12.5 తులములబంగారు లక్ష 25వేల రూపాయల నగదు చోరీ చేసినట్లు తెలిపారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# శ్రీ షిర్డి సాయిబాబాకు విశిష్ట గురుపుష్య ప్రత్యేక పూజలు

– భక్తులతో కిటకిటలాడిన బాబా సన్నిధానం



**మడకశిర,జూన్ 18,మనంన్యూస్:** మడకశిర పట్టణంలో వెలసిన శ్రీ షిర్డి సాయి బాబాకు గురువారం విశిష్ట గురు పుష్య యోగం ప్రత్యేక పూజలు నిర్వహి ంచినట్లు దేవస్తానం అభివృద్ధికమిటి సేవా ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.ఉదయం బాబాకు వివిధ రకాల ప్రత్యేక పూజలు జరిపి,కాగాడా హారతితో,మహామంగళ హారతినిచ్చి భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ చేసారు.అరుదుగా వచ్చే అత్యంత పవిత్రమైన రోజు కావడంతో విశిష్ట త గురుపుష్య యోగం పూజ రోజున శ్రీ షిర్డీ సాయిబాబా,శ్రీ మహాలక్ష్మీ,శ్రీ విష్ణు,దత్తా్ర తేయస్వామి గురు బృహస్పతి దేవతలకు దేవాలయలోప్రత్యేకపూజలు నిర్వహిం చారు. కొత్త పనులు ప్రారంభించడానికి మంచిశుభదినంకావడంతో భక్తులు స్వామి వారి దర్శనం కోసం బారులు తీరారు. శ్రీ సాయి,శ్రీనారాయణ,శ్రీమహాలక్ష్మీ,బృహస్పతి నామద్యేయ మంత్రాలతో భక్తులు ధ్యానం చేపట్టారు. అన్నదానం,వస్త్రదానం,ధనదానం,విద్యదానం సేవా దానాలు చేస్తే గురు కృప,లక్ష్మీ కటాక్షం లభిస్తాయని భక్తులు ఎంతో నమ్మకం తో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం అభివృద్ధి కమిటి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాత ల సహకారంతో భక్తులకు అన్న దాసోహం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత వాసులే కాక కర్నాటక,ఉమ్మడి అనంతపురము జిల్లాలకుచెందినవివిధ ప్రాంతాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు హేమావతిలో జరిగే యోగా శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

– ఎంపీడీఓ రామారావు



**అమరాపురం,జూన్ 18,మనంన్యూస్:** నేడు శుక్రవారం అమరాపురం మండలం ప్రసిద్ధి గాంచిన శైవ క్షేత్రమైన హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో నిర్వహించే యోగా శిక్షణ తర గతులలోప్రజాప్రతినిధులు, ప్రతి ఒక్క ప్రభుత్వ అధికారులు,సిబ్బందిఅందరుపాల్గొని జయ ప్రదంచేయాల్సిందిగా అమరాపురం ఎంపీడీఓ డి.రామారావు తెలిపారు. గురు వారంతనకార్యాలయంలో విలేకరులతోఅయనమాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్శ్యాంప్రసాద్ వారిఆదేశాల మేరకు 2026 యోగాంధ్ర ప్రదేశ్ లో భాగంగా నేడు హేమావతిలో ఉదయం 6గంటలకు యోగా శిక్షణ తరగ తులను ప్రారంభించడం జరుగుతుందన్నారు.కావున జడ్పీటీసీ,ఎంపీటీ సీలు ,ప్రజా ప్రతినిధులు,మండలంలోని అన్నిశాఖలఅధికారులు,సిబ్బంది ,గ్రామ కార్యదర్శులు,సచివాలయసిబ్బంది,ఉపాధిహామీపథకంఅధికారులు, సిబ్బంది, తదితరులు తప్పక హాజరు కావాల్సిందిగా ఎంపీడీఓ రామరావు కోరారు.

# 'సర్' ప్రక్రియను పరిశీలించిన వైసీపీ కన్వీనర్

**చిలమత్తూరు, జూన్ 18, మనంన్యూస్** : చిలమత్తూరు మండల పరిధిలో జరుగుతున్న 'సర్' సర్వే ప్రక్రియను వైసీపీ మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి గురువారం పరిశీలించారు. చిలమత్తూరులోని బూత్ నెం 232, 231, 234 నందు జరుగుతున్న సర్వే వివరాలను బీఎల్ఓలతో అడిగి తెలుసు కున్నారు.ఈకార్యక్రమంలో పంచాయతీ అధ్యక్షుడు దామోదర రెడ్డి, ఎంపీటీసీ రాఘవేంద్రరెడ్డి, నాయకులు షాకిర్, మాజీ కన్వీనర్ మద్దిపి లక్ష్మీ నారాయణ, న్యాయవాది కృష్ణమూర్తి, బూత్ లెవెల్ ఏజెంట్లు శివా, వసీం, శ్రీనివాసరెడ్డి, చౌడిరెడ్డి, దాదాపీర్, రియాజ్, మౌలా, నూర్ పాల్గొన్నారు



# ఆడపిల్లను రక్షించండి భవిష్యత్తును కాపాడండి




– టీనేజ్ ప్రెగ్నెన్సీపై ఆర్‌డిటి ఆధ్వర్యంలో అవగాహన శిక్షణ

**మడకశిర,జూన్ 18,మనంన్యూస్:** పుట్టిన ప్రతి ఆడబిడ్డను రక్షించండి,వారి భవిషత్తును కాపాడండి అనే కార్యక్రమంపై ఆర్ డి టి ఆధ్వర్యంలో అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ శ్రీ సత్యసాయి జిల్లా వారి ఆదేశాల మేరకు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ ప్రాజెక్టు డైరెక్టర్ వారి సూచనల మేరకు గురువారం మడకశిర స్థానిక ఆర్‌డిటి ఫీల్డ్ ఆఫీసులో మహిళావృద్ధి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో టీనేజ్ ప్రెగ్నెన్సీ పై ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించిన్నట్లు సీడీపీఓ నాగ మల్లేశ్వరి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీనేజ్ ప్రెగ్నెన్సీ పైన చైల్డ్ సెక్స్ రేషియో, పిసిపి ఎన్డి యాక్ట్ పై శిక్షణ ఇవ్వడం జరిగిదన్నారు.ఈ సందర్భంగా ప్రొటెక్షన్ ఆఫీసర్ మాట్లాడుతూ ముందస్తు టీనేజ్ ప్రెగ్నెన్సీ విషయాలు గురించి వాటి వల్ల జరిగే అనర్థాలు గురించి గ్రామస్థాయిలో అన్ని డిపార్ట్మెంట్లు కలయికతో ఈ టీనేజ్ ప్రెగ్నెన్సీ ని నిర్మూలించాలని, అంతేకాకుండా టీనేజ్ ప్రెగ్నెన్సీ నుండి తల్లి బిడ్డ చనిపోయే ప్రమాదం ఉంటుందన్నారు.కావున బాల్యవివాహాలను నిలుపుదల చేయడం ద్వారానే ఈ టీనేజ్ ప్రెగ్నెన్సీ ని మనం అరికట్టగలుగుతా మని సీడీపీఓ తెలియజేశారు. బాల్య వివాహాల నిర్మూలన చట్టం 2006 కు సంబంధించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఆర్‌డీటి రీజినల్ డైరెక్టర్ మల్లికార్జున హాజరై పిల్లలకు ఆర్ డి టి సర్వీసెస్ గురించి అయన తెలియజేశారు. రిసోర్స్ పర్సన్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శృతి మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో పనిచేయగలిగినప్పుడే టీనేజ్ ప్రెగ్నెన్సీని మనం అరికట్టుగలుగుతామన్నారు. దీనిలో భాగంగానే ముందు ఎవరైతే అడల్ప్ అండ్ గర్ల్స్ ఉన్నారో వాళ్ళు మొదటిగా గుర్తించి వాళ్ళకి వాళ్ళ తల్లిదండ్రులకి విరివిగా కౌన్సిలింగ్ ఇవ్వగలిగితే మనం టీనేజ్ ప్రెగ్నెన్సీ నిర్మూలించడంలో సక్సెస్ అవుతామని ఆమె తెలిపారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ, వైద్య ఆరోగ్యశాఖ కలిసికట్టుగా టీనేజ్ ప్రెగ్నెన్సీపై బాల్యవాహాల పట్ల అవగాహన ప్రతి గ్రామం నందు నిర్వహించబడుతుం దని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలోసిడిపిఓ నాగమల్లేశ్వరి ,ప్రొటెక్షన్ ఆఫీసర్ నాగలక్ష్మి సూపర్వైజర్లులు లీలవతి, శ్రీదేవి,డిసిపియు సిబ్బంది శివలత,మేఘన, ఎం ఎల్ హెచ్ రమేష్, స్థానిక ఐసిడిఎస్ సూపర్వైజర్ వైద్య విభాగం నుండి ఈ ఈశ్వరమ్మ ఏఎన్ఎంలు,ఎంఎల్ ఎచ్‌పిలు తదితరులు పాల్గొన్నారు.



# భూమానంద ఆశ్రమంను సందర్శించిన 9 మంది నాగ సాదువులు

– గౌరవ మర్యాదలతో ఘన సన్మానం – ఆశ్రమం వ్యవస్థాపకులు ధనుంజయ స్వామి



**మడకశిర,జూన్ 18,మనంన్యూస్:** మడకశిర పట్టణం సమీపంలోని,పెనుకొండ రోడ్డులో గల భూమనంద ఆశ్రమంను గురువారం 9మంది నాగ సాదువులు ఆకస్మాత్తుగా సందర్శిం చడం జరిగిందని ఆశ్రమం వ్యవస్థాపకులు ప్రముఖ శుభ వాస్తు పండిత్ చందకచర్ల ధనుం జయ స్వామి తెలిపారు. నాగ సాధువులు ఆశ్రమం లో ప్రత్యేక జపం పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాగ సాధువులు మాట్లాడుతూ కరువు కాటకాలకు నిలయమైన మారుమూల ప్రాంతశీ మడకశిర సమీపంలో భూమనంద ఆశ్రమంను స్థాపించడం హర్షించదగ్గ విషయమన్నారు.అంతే కాకుండా ఆశ్రమంలో నిత్యాన్నదానం,ప్రతి పౌర్ణమి అఖండ భజన,గురు పూజోత్సవం,భక్తులకు వస్త్ర దానం తదితర ఎన్నో సేవా కార్యక్రమాలను నిరంతరంగా నిర్వహించడం, అభినందనియ మన్నారు.అదేవిదంగా ప్రతి నెల 3వ తేదీన ఉచిత వాస్తు సలహాలు,సూచనలు ఇస్తూ కష్టాల్లో ఉన్న,ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎన్నో కుటుంబా లను తనదైన శైలిలో వాస్తు దోషాలు నివారిస్తూ ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న ధనుంజయ స్వామి వారి సేవలను నాగ సాధువులు కొనియాడారు.ఆ భగవంతుడి కరుణ కృపా కటాక్షములతో అనుకోకుండా అకాస్మాత్తుగా గురువారం విశిష్ట గురుపుష్య రోజున భూమనంద ఆశ్రమంనకు విచ్చేయడం ఆశ్రమ నిర్వాహకులను దీవించడం విశేషం.ఈ సందర్భంగా 9మంది నాగ సాధువులకుధనుంజయస్వామి శాలువా కప్పి,పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్ర మంలో స్వామీజీ శిష్య బృందం,వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు,ప్రజలు పాల్గొన్నారు.

# సిద్దగిరి ఉన్నత పాఠశాలలో నెలకున్న సమస్యలు పరిష్కారానికి చర్యలు

– రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీ నారాయణ



**మడకశిర,జూన్ 18,మనంన్యూస్:** మడకశిర మండలం,మేళవాయి పంచా యతీ సిద్దగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నెలకున్న సమస్యలు పరి ష్కరానికి చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్.లక్ష్మీ నారాయణ తెలిపారు.చైర్మన్ తో పాటు మెళవాయి మాజీ సర్పంచ్ నారాయణగౌడ్,స్థానిక టిడిపి నాయకుడు సుబ్బారెడ్డి తదితరులు కలసి గురువారం పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్బంగా వారు పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో చైర్మన్ సమావేశమై పాఠశాల స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యా నభ్యశించాలని అయన పలు సూచనలు,సలహాలు నిచ్చారు.పాఠశాల ఆవరణంలో పచ్చని చెట్లు పెంచలన్నారు.పాఠశాలలో ప్రస్తుతం నెలకున్న సమస్యలు పరిష్కరానికి సంబంధిత శాఖ అధికారులతో చర్చించి పరి ష్కరించనున్నట్లు చైర్మన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎచ్ఎం, ఉపాధ్యాయులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీల హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం

– సాకేనరేష్




**అనంతపురం, జూన్ 18 మనం న్యూస్** : బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా హాజరైన బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు సాకే నరేష్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినా బీసీలకు చేసింది ఏమి లేదని నిధులు లేని బీసీ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్ల నియామకం తప్ప ఏమి చేయలేదని రాష్ట్రంలో బీసీ కార్పొరేషన్లు దిష్టి బొమ్మలా ఉన్నాయని ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వానికి వెన్నుగా ఉంటే అధికారం లోకి వచ్చిన తరువాత బీసీలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఇచ్చిన హామీలలో 50ఏళ్ళు దాటిన వారికి పెన్షన్, నిరుద్యోగ భృతి, 18 ఏళు ్ళ నిండిన ప్రతి మహిళకు నెలకు 1500, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండరు, ఆదరణ పథకం అమలుతో పాటు పేదలను పూర్ టు రిచ్ చేస్తానని చెప్పి ఏ ఒక్కటీ అమలు చేయలేదని తెలిపారు. హామీల అమలు కోసం బీసీ రిజర్వేషన్ పరిరక్షణసమితి పెద్దఎత్తునపోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్రప్రధాన కార్యదర్శినారాయణ స్వామి, రజక సంఘం జిల్లా అధ్యక్షులు మల్లేష్, ఉపాధ్యక్షులు మధు, సహాయకార్యదర్శి కదిరిప్ప, మురళి, వెంకటేష్, రామ్మోహన్, లింగమయ్య, శ్రీరాములు, నాగభూషణ పాల్గొన్నారు.

# టిడిపిది దొడ్డిదారి రాజకీయం

- సర్ పేరుతో వక్ర పనులు
- రాజకీయ నేతలు సర్ ఎన్నికల ప్రక్రియలో పాల్గొనడం చట్టం విరుద్ధం
- డిప్యూటీ తహసిల్దార్‌కు మాజీ మంత్రి శైలు ఫిర్యాదు



**బుక్కరాయసముద్రం జూన్ 18 మనంన్యూస్ :** సార్ పేరుతో టీడీపీ దొడ్డిదారి రాజకీయం చేస్తుందని మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్... తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయంలోరాజకీయనాయకుడు అధికారుల స్థానంలో కూర్చొని సార్ ఎన్నికల ప్రక్రియలో పాల్గొనడం నిబంధనలకు విరుద్ధమని మాజీ మంత్రి, శింగణమల నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్ తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. శింగనమలలో టీడీపీ నాయకుడు సార్ కార్యక్రమంలో నేరుగా జోక్యం చేసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. టీడీపీ దుశ్చర్యలపై డిప్యూటీ తహసీల్దార్‌కు, పోలీస్ స్టేషన్‌లో వైస్సార్సీపీ శ్రేణులతో కలసి ఆయన ఫిర్యాదు చేశారు.ప్రభుత్వ అధికారిని నిలబెట్టి రాజకీయ కార్యకర్త ఎన్నికల ప్రక్రియనుపర్యవేక్షించడంప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. ఎన్నికల వ్యవస్థ నిష్పక్షపాతంపై ప్రజల్లో అనుమానాలు కలిగించేలా టీడీపీ వ్యవహరిస్తోంది.అధికారుల కుర్చీల్లో కూర్చొని ఓటర్ల జాబితాలో జోక్యం చేసుకోవడం అత్యంత అనుచితమన్నారు. ఓటర్ల జాబితాలో ఉన్న ఓట్లను తొలగించడం, అనుకూల ఓట్లను చేర్చడం వంటి చర్యలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఈ ఘటనకు సంబంధించిన అధికారులను వెంటనే పక్కన పెట్టి సమగ్ర విచారణ జరపాలనీ సార్ ప్రక్రియలో చట్ట విరుద్ధంగా జోక్యం చేసుకున్న టీడీపీ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఎన్నికల ఓటర్ల జాబితా ప్రక్రియను టీడీపీ శాసించే పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తోంది.యాప్‌ల పేరుతో ప్రతిపక్ష ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందనే అనుమానాలుఉన్నాయి.సార్ ప్రక్రియలో రాజకీయ జోక్యం అంటే రాజ్యాంగాన్ని, ఎన్నికల వ్యవస్థను అవమానపరచడమే.వెంటనే చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతా మన్నారు. ఎన్నికల ప్రక్రియను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని అధికారులను డిమాండ్ చేసిన మాజీ మంత్రి డా. సాకే శైలజానాథ్.





## సనపలో విత్తన కాయలు పంపిణీ



**ఆత్మకూరు జూన్ 18 మనంన్యూస్ :** మండల పరిధిలోని సనప గ్రామంలో గురువారం సబ్సిడీ విత్తన వేరుశనక్కాయలు పంపిణీ చేసినట్లు పియాలేరు సొసైటీ చైర్మన్ గడిపూటి కృష్ణమోహన్ చౌదరి తెలిపారు రైతుల సద్వినియోగం చేసుకోవాలన్నారు కార్యక్రమంలో టిడిపి నాయకులు రఘునాథరెడ్డి గ్రామస్థాయి నాయకులు సిబ్బంది పాల్గొన్నారు

## హొరనాడు శ్రీ అన్నపూర్ణేశ్వరి అమ్మవారి దర్శనం

– బిఎల్ఆర్ బ్రిక్స్ వీరక్యాతరాయ రైతు ప్రధానకార్యదర్శి ఉగ్రనరసింహ జయన్నలు



**అమరాపురం,జూన్ 18, మనంన్యూస్:** కర్నాటకలోని ప్రత్యేక పుణ్య క్షేత్రమైన హొరనాడు శ్రీ అన్నపూర్ణేశ్వరి అమ్మవారిని గురువారం ఉదయం హిందూపురం పార్లమెంట్ కుంచిటివక్కలిగర అధ్యక్షుడు,బిఎల్ఆర్ బ్రిక్స్ యజమాని మద్దనకుంట వీర క్యాతరాయ, తెలుగుదేశం పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా రైతు ప్రధాన కార్యదర్శి గౌడనకుంట ఉగ్ర నరసింహ,మాజీ డీలర్ పుల్లీకుంట జయన్నలు అమ్మ వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొని కుంకుమర్చనలు జరిపించి మహా మంగళ హారతి,తీర్థ ప్రసాదం స్వీకరించారు. అనంతరం శ్రీ అన్నపూర్ణేశ్వరి అమ్మవారి అన్న ప్రసాదం స్వీకరించారు.

## షిర్డీసాయిబాబా ఆలయ నిర్మాణానికి దాతల భారీ విరాళాలు

ఆలయ నిర్మాణ పనులకు ఆర్థిక సహాయం అందజేత



**బత్తలపల్లి జూన్ 18 మనంన్యూస్ :** మండల కేంద్రమైన బత్తలపల్లిలో నిర్మాణంలో ఉన్న షిర్డీసాయిబాబా ఆలయనిర్మానానికి భక్తులు, దాతలు పెద్ద ఎత్తున విరాళాలు అందిస్తూ తమ భక్తి,దాతృత్వాన్ని చాటుకుంటున్నారు. బత్తలపల్లిలో నివాసం ఉంటున్న ఇటుక పెల్లల యజమాని బ్రహ్మనాయుడు, బత్తలపల్లిలో కూల్ డ్రింక్స్ యజమానురాలు పుష్ప మేడం ( బ్రహ్మనాయుడు దంపతులు ) బత్తలపల్లి షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులకు రూ.50.116 వేలకు విలువైన 5600 ఇటుక పెల్లలను అందించి ఆలయ నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. నిర్మాణం పూర్తయ్యే లోపల ఇంకొంత సహాయం అందిస్తాము అని చెప్పారు. దాతలు అందిస్తున్న సహకారంతో ఆలయ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు, దాతల సహకారం ఆలయ నిర్మాణానికి ఎంతో బలంగా నిలుస్తోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. భక్తులు తమ వంతు సహాయంగా విరాళాలు అందించి ఆలయ నిర్మాణానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మదనాపు కొండన్న, ముల్లగూరు అయ్యప్ప,జక్కంపూటి నాగభూషణ, మదనాపు లక్ష్మీనారాయణ, నెట్టెం రామాంజనేయులు, వరి మడుగు ధర్మేంద్రరెడ్డి, బత్తలపల్లి శ్రీమతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మడకశిర జూనియర్ సివిల్ కోర్టు ప్రహరీ గోడ నిర్మాణం పనులకు శ్రీకారం



– స్థానిక జడ్జ్ అశోక్ కుమార్

**మడకశిర,జూన్ 18,మనంన్యూస్ :** మడకశిర కోర్టు ప్రహరీ గోడ నిర్మాణంనకు గురువారం స్థానిక కోర్టు జడ్జ్ భూమి పూజ చేసారు.మడకశిర ఆర్ అండ్ బి నిధులతో కోర్టు ప్రహరీ గోడ నిర్మాణం పనులు చేపట్టనున్నట్లు స్థానిక ఆర్అండ్‌బి డిఇఇ లక్ష్మీ నారాయణ,ఏఇ నరసింహమూర్తిలు తెలిపారు.కార్యక్రమంలోబార్ అసో సియేషన్ అధ్యక్షుడు అశ్వత్‌నారాయణ,సెక్రెటరీఉమేష్ చంద్ర,న్యాయ వాదులు ఎచ్ఎస్ నారాయణగౌడ, రఘునాథ శాస్త్రి, గోపాలరావు, రాజన్న,కృష్ణ మూర్తి, సురేష్ రాజు,కాంట్రాక్టర్ ఆర్అండ్‌బి సిబ్బంది,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల హామీ నెరవేర్చిన వేళ..

తుంగోడులో అనిల్ ఆధ్వర్యంలో నూతన బోరు...



**సోమందేపల్లి టౌన్ జూన్ 18 మనంన్యూస్ :** అపర అన్నపూర్ణ, పెనుగొండ ప్రజల ఆరాధ్య దైవం, ప్రజల కష్ట సుఖాలలో నిరంతరం పాలుపంచుకొని మహోన్నత వ్యక్తిత్వం ఆమె సొంతం. 1982లో నాటి టిడిపి ఆవిర్భావ సందర్భంగా పెనుగొండ నియోజకవర్గ అభ్యర్థిగా రామచంద్ర రెడ్డి వ్యక్తిత్వం విలువలతో బంపర్ మెజార్టీతో ఆయన గెలుపు జరిగింది. అనంతరం 40 ఏళ్ల తర్వాత ఆయన కుమార్తె సవిత రంగ ప్రవేశం ఎమ్మెల్యేగా మంత్రిగా రాష్ట్ర ప్రజల అభిమానాన్ని సురగుంది. ఆ ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటూ ముందుకు వెళ్తున్నారు మంత్రి సవిత,గత ఎన్నికలలో సోమందేపల్లి మండలం తుంగోడు ప్రజలు తమ గ్రామంలో నీటి సమస్య తీరడానికి బోర్ వేయించండి అనీ కోరారు, ఇందులో భాగంగా గురువారం మంత్రి సవిత ఆదేశాలతో తుంగోడు గ్రామంలో నూతన బోర్ వేయించారు కూటమి నేతలు, స్థానిక నాయకులు బోర్ వెల్ అనిల్, రామిరెడ్డి, రాజారెడ్డి భూమి పూజ చేసి నూతన బోర్ వేశారు, 2.5 ఇంచుల నీరు పడటం తో గ్రామస్తులు మంత్రి సవితమ్మ కు ధన్యవాదాలు తెలిపారు...

## పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న ఏక్ పేడ్ మాకే నామ్ అంబాసిడర్ సుంకర నవనీని అభినందించిన శబరిమల దేవస్థానం పరిపాలన అధికారి



**అనంతపురం జూన్ 18 మనంన్యూస్ :** గురువారం కేంద్రియ విద్యాలయం విద్యర్థిని , జూనియర్ రెడ్ క్రాస్ వాలంటీర్ సుంకర నవని అయ్యప్ప మాల ను ధరించి కేరళ౦ రాష్ట్రం లోని శబరిమలకు వెళ్లడం జరిగింది. ఈ శబరిమల యాత్రలో పంబ నుండి సన్నిధానం వరకు ఉన్న కొండ ప్రాంతంలో పాదయాత్ర లో అనంతపురం జిల్లా ఫారెస్ట్ రైంజ్ ఆఫీసర్ శివరాం ఆధ్వర్యంలో తాను స్వయంగా తయారు చేసిన సీడ్ బాల్స్ని విసరుకుంటూ.. అక్కడ వచ్చిన భక్తులకు ఏక్ పేడ్ మా కే నామ్ పై అవగాహనా కల్పించి, విత్తన బంతులను (సీడ్ బాల్స్) ను శబరిమల కొండ పై చల్లి, వచ్చిన మాలదారులకు, భక్తదులకు సీడ్ బాల్స్ ను పంచి పెట్టి, అవగాహనా కల్పించారు. ప్లాస్టిక్ రహిత శబరిమల యాత్ర కోసం తాను స్వయంగా ప్లాస్టిక్ రహిత యాత్రను చేయడం జరిగిందని శబరిమల సన్నిధానం నందుగల అయ్యప్ప స్వామి దేవస్థానం పరిపాలన అధికారి ఎస్. శ్రీనివాస్ గారిని కలిసి అయన కు కూడా సీడ్ బాల్స్ ను అందించి.. అలాగే స్వయంగా గీసిన మిషన్ గ్రీన్ క్లీన్ శబరిమల అనే నినాదంతో గీసిన చిత్ర పటాన్ని బహుకరించింది ఈ సందర్భంగా పరిపాలన అధికారి ఇంత చిన్న వయసులో పర్యావరణ పరిరక్షణ కోసం చిన్నారి నవని చేస్తున్న కృషిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రముఖ సామాజిక సేవా కార్యకర్త ఆశ్రయ కృష్ణారెడ్డి, అనంతపురం యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు ఎస్. బాలాజీ, మహేంద్ర, రాజా పాల్గొన్నారు.

## టిడిపి నేతలపై కేసు కొట్టివేత

**అనంతపురం, జూన్ 18 మనంన్యూస్ :** గత వైసిపి ప్రభుత్వంలో దళిత వర్గాలకు ఇళ్ల పట్టాలను రద్దు చేశారని తెలుగుదేశం పార్టీ నేతలు గతంలో జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. అప్పట్లో ఉన్న వన్ టౌన్ పోలీస్ అధికారులు గత ప్రభుత్వ పెద్దలకు భయపడి అనవసరంగా లేనిపోని సెక్షన్లు పెట్టి 2019 లో కేసు నమోదు చేశారని టిడిపి నేతలు తెలిపారు. జిల్లా న్యాయస్థానం ఏడు సంవత్సరాల క్రితం తాము టిడిపి నేతలు కలిసి శాంతియుతంగా ధర్నా చేస్తే పోలీస్ అధికారులు కేసు నమోదు చేశారని చివరికి న్యాయమే గెలిచిందని తెలిపారు. కేసు నమోదైన వారిలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, టిడిపి నేతలు సుధాకర్, విద్యార్థినేత అమర్ యాదవ్, దేవుళ్ళ మురళి,రమణ, నరసింహులు, బండి నాగ, తిమ్మప్ప, రాఘవ, చంద్రాయుడు, మరొక నలుగురు పై కేసు కొట్టేసినట్లు తెలిపారు.



# రైతులపై చిన్న చూపా!?

✦ వేరుశనగ విత్తనాల కోసం పడిగాపులు కాస్తున్న రైతులు... పట్టించుకోని అధికారులు ✦ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులు

**డి.హీరేహాళ్ జూన్ 18 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయం లో వేరుశనగ విత్తనాల కోసం రైతులు గంటల తరబడి ఎదురుచూస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు వాపోయారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తనాల పంపిణీ కోసం ఉదయం నుంచే కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసిన ఫలితం శున్యమని రైతులు మండిపడుతున్నారు.ఇందుకు కారణం అధికారులు సమయానికి రాకపోవడం, వారి నిర్లక్ష్య ధోరణే కారణమని తెలిపారు.సమయపాలన



పాటించాల్సిన అధికారులు ఆలస్యంగా రావడం లేదా అందుబాటులో లేకపోవడం వల్ల రైతులు కార్యాలయం వద్దే పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ పనులు వదిలి కార్యాలయానికి వచ్చిన తమను గంటల తరబడి వేచి ఉండేలా చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో విత్తనాలు సకాలంలో అందకపోతే సాగు పనులు ఆలస్యమవుతాయని, దీనివల్ల దిగుబడులపై ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు తెలిపారు. రైతుల పట్ల అధికారులు చిన్న చూపుతున్నారు. కావున ఇప్పటికైనాఉన్నతాధికారులుస్పందించి క్షేత్ర స్థాయి లో సందర్శించి నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## చరిత్రలో బృందావనం పాఠశాల

- ప్రారంభ రోజునే పెద్ద ఎత్తున స్పందన..
- క్యూకొడుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు..




**సోమందేపల్లి టౌన్ జూన్ 18 మనం న్యూస్ :** ఆరంభానికి ఏది అడ్డు కాదు. జీవిత గమనంలో ప్రతి ఒక్కరికి విద్య అవసరం. ఎన్నో విద్యాసంస్థలు నేడు విద్యారంగంలో పోటీ పడుతున్నాయి. ఈ సందర్భంగా సోమందేపల్లి మండల కేంద్రంలో బృందావనం పాఠశాల నూతనంగా రెండు నెలల క్రితం ప్రారంభమైంది. అయితే ప్రారంభమైన కొద్ది రోజులకే పాఠశాల విధి నిర్వహణలపై సంతృప్తి చెందిన ప్రజానీకం పాఠశాల అడ్మిషన్ల కోసం క్యూ కడుతున్నారు. ఇది శుభ పరిమాణం. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధి దినదిన ప్రవర్ధమానమై ఒక వెలుగు మండల కేంద్రంలో విద్యార్థుల జీవితాలలో ఉంటుందన్న విషయం అర్థమైతుంది. విద్యార్థుల భవిష్యత్తు కోసం, వారి మనవడు కోసం, ఉన్నతస్థాయిలో వారు విద్య అభ్యసించడం కోసం బృందావనం పాఠశాలలో విద్యార్థులను చేర్పించండి కరస్పాండెంట్ అంజలి నగేష్.

## టిడిపి నేత ఆలం వెంకట నరసా నాయుడుకు సన్మానం



**నార్పల జూన్ 18 మనం న్యూస్ :** టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట నరసా నాయుడు నకు కుల్లాయి స్వామి ట్రస్ట్ సభ్యులు మరియు టిడిపి నాయకులు గురువారం రోజున ఘనంగా సన్మానించారు కుల్లాయిస్వామి బోర్డు సభ్యుల నియామకానికి ఇచ్చిన సహకారానికి వారు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. కుల్లాయి స్వామి భక్తాదులకు మెరుగైన సేవలందించడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఇందుకోసం మీరు సహకారం అందించాలని ట్రస్టు సభ్యులు వెంకట్ నరసనాయుడు కు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు చైర్మన్ నాగార్జున, జాఫర్ వలి, మాజీ ఆలయ చైర్మన్ తలారి రాజన్న, నాగలింగప్ప, తదితరులు పాల్గొన్నారు.

## కోడూరు జెడ్పీ స్కూల్ విద్యార్థులకు బస్ సౌకర్యం కల్పించాలి

డిపో మేనేజర్‌ను కోరిన సిపిఐ నాయకులు

**చిలమత్తూరు, జూన్ 18, మనంన్యూస్ :** హిందూపూరం నియోజకవర్గంలోని చిలమత్తూరు మండలం కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని సిపిఐ నాయకులు హిందూపురం ఆర్టీసీడిపోమేనేజర్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. సిపిఐ తాలూకా కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ మధురేపల్లి నుండి చిన్నపరెడ్డిపల్లి,కోట్లపల్లి,కోడూరుమీదగాపాఠశాలవరకు ఒక రూటు,కంబాలపల్లి నుంచి కనిశెట్టిపల్లి,వడ్డిపల్లి,నలరాళ్లపల్లి, తుమ్మలకుంట మీదుగా కోడూరు తోపుకు చేరే మరో రూటు గ్రామాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థు లకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. సంవత్సరం క్రితం మధురేపల్లి గ్రామానికి రోడ్డుసరిగ్గాలేదనే కారణంగా బస్సును తొలగించారని, ఆ రూటు బస్సును యథావిధిగాకొనసాగించాలని డిమాండ్‌చేశారు.కార్యక్రమంలో సిపిఐ తాలూకా సహాయకార్యదర్శి మారుతిరెడ్డి,కార్యవర్గసభ్యులు సమీవుల్లా, సురేష్, శ్రీనివాసులు రహమతుల్లా, నాయకులు జిలాన్, మహమ్మద్ వలి పాల్గొన్నారు.



## కుల్లాయిస్వామి భక్తాదులకు ఉచిత భోజనం



**నార్పల జూన్ 18 మనంన్యూస్ :** గూగూడు కుల్లాయిస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బ్రహ్మోత్సవాలకు వస్తున్న భక్తులకు కులాయి స్వామి ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని గ్రామస్తులు నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాలకు వస్తున్న భక్తాదులకు ఉచితంగా అన్నదాన వసతిని కల్పిస్తున్నామని వారు తెలిపారు. కుల్లాయి స్వామి ఉచిత అన్నదాన కార్యక్రమంలో భక్తాదులు భోజనం చేయవచ్చునని నిర్వాహకులు తెలిపారు.

## కాలేజీ ప్రహరీకి భూమి పూజ

**నార్పల జూన్ 18 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ నిర్మాణానికి గురువారం భూమిపూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎన్నో సంవత్సరాలుగా కాలేజీ ప్రహరీ గోడ నిర్మాణం కోసం స్థానిక ప్రజలు ఎదురు చూశారు. కాలేజీ ప్రహరీ గోడకు గురువారం రోజు భూమి పూజను ప్రిన్సిపాల్ బాలప్ప, సర్వ శిక్ష అభియాన్ అధికారులు, కాలేజీ లెక్చరర్ శివారెడ్డి , పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధి బాబా సలాం హాజరయ్యారు. కాలేజీ ప్రహరీ గోడకు భూమి పూజ జరగడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## భక్తాదులకు మెరుగైన సేవలందిస్తాం



**నార్పల జూన్ 18 మనంన్యూస్ :** గూగూడు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తాదులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా మెరుగైన వసతులు కల్పిస్తామని ఆలయ ట్రస్ట్ చైర్మన్ రోషన్న గారి నాగార్జున, ఆలయ నిర్వహణ అధికారిని సాకేతపురం శోభ గురువారం పాత్రికేయులకు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భక్తాదులకు అన్ని శాఖలకు చెందిన అధికారులు సమన్వయంతో పని చేస్తూ భక్తాదులకు మెరుగైన సేవలందిస్తామని.. ఇందుకోసం గ్రామస్తుల సహకారం, గ్రామ పెద్దల తోడ్పాటుతో భక్తాదులకు ఎలాంటి లోటుపాట్లు రానీయమని వారు ఈ సందర్భంగా వెల్లడించారు. దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు అదనపు సిబ్బందితో బ్రహ్మోత్సవాల్లో పర్యవేక్షిస్తారని తెలిపారు. భక్తాదులకు మౌలిక వసతులు కల్పిస్తామని, ప్రణాళిక బద్ధంగా అన్ని శాఖల సిబ్బంది భక్తాదులకు సేవలు అందిస్తారని ఆలయ ట్రస్ట్ చైర్మన్ రోషన్న గారి నాగార్జున, ఆలయ కార్య నిర్వహణ అధికారిని శోభ తెలిపారు.



## వినియోగదారుల చట్టంపై అవగాహన తప్పనిసరి...బాబు

**రాయదుర్గం జూన్ 18 మనం న్యూస్ :** ఇండియన్ యాక్ట్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వినియోగదారుల రక్షణ చట్టం పై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ మేరకు పట్టణం నందు ఇండియన్ యాక్ట్ పై వాలంటరీ ఆర్గనైజేషన్ రాయలసీమ రీజినల్ చైర్మెన్ మరియు అనంతపురం జిల్లా యస్.సి.యస్.టి.విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటి సభ్యుడు బొమ్మిశెట్టి వెంకట రమణ (బాబు) ఆధ్వర్యంలో" వినియోగదారుల రక్షణ చట్టం పై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అయ్యంకి సురేష్ బాబు హాజరై మాట్లాడుతూ ప్రతి పౌరుడు నిత్యం, అనేక వస్తువులను, వినియోగిస్తున్నారు, అట్టి వస్తువుల లో" నాణ్యత లోపం, వచ్చినా" వారంటీ అమలు



పర్చక పోయినా" వినియోగదారులు మైన మనం ఏదో ఒక సందర్భంలో మోసపోతున్నామని అన్నారు. మనం ఉదయాన్నే వినియోగించే పేస్టు నుండి రాత్రి దోమల చక్రం వరకు మనం ఎన్నో వస్తువులు కొనుగోలు చేసినవి నాణ్యత లోపం వచ్చిన ఏడల, జిల్లా వినియోగ దారుల పోరం నందు ఫిర్యాదు చేసిన ఏడల పౌరులు న్యాయబద్ధంగా" నష్టపరిహారం, రక్షణ, పొందడంతో పాటుగా, కంపెనీ యాజమాన్యలు, మంచి నాణ్యత కలిగిన వస్తు సామగ్రి తయారీ చెయ్యుటకు వినియోగదారుల పోరం కృషిచేస్తుందని అన్నారు. అంతే కాక ప్రజలు నీరు, విద్యుత్, భీమా, వైద్యం, వంటి సత్వర న్యాయ సేవలు పొందుటకు భారత రాజ్యాంగం 42వ సవరణ ద్వారా" ఆర్టికల్ 39 ఎ ప్రకారము లోక్ అదాలత్ నుండి సత్వర న్యాయ సహాయం పొందవచ్చునని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ రాయలసీమ కమిటీ సభ్యులు, షేక్ అబ్దుల్లా, కృష్ణా రెడ్డి, హిమ్మాన్, శంకరప్ప, ఏలూరు జిల్లా సమన్వయ కమిటీ చైర్మెన్ గోపే రాజు కోటేశ్వరరావు, విజయనగరం జిల్లా మహిళా చైర్మెన్‌లెంకా రాణికుమారి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యశ్వంత్ కుమార్, అయ్యంకి ప్రేమ్ నరసింహన్, లక్ష్మి, దేవరపల్లి గోపాల్, పలువురు స్థానిక సమాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పల్స్ పోలియో విజయవంతానికి సమష్టి కృషి చేయాలి : వైద్యాధికారి డాక్టర్ అలేఖ్య

**నల్లచెరువు, జూన్ 18 మనం న్యూస్:** ఈనెల 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా చర్యలు చేపట్టాలని వైద్యాధికారి డాక్టర్ అలేఖ్య సూచించారు. కార్యక్రమానికి సంబంధించి గురువారం నల్లచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, సామాజిక కార్యకర్తలకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ ఆమె మాట్లాడుతూ మండలంలో 0–5 సంవత్సరాల వయస్సు గల 3,040 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాల్సి ఉందన్నారు. జూన్ 28న బూత్‌ల వద్ద, అనంతరం 29, 30 తేదీల్లో ఇంటింటి సందర్శనల ద్వారా ఒక్క చిన్నారి కూడా తప్పిపోకుండా వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. కార్యక్రమ నిర్వహణ కోసం మండలాన్ని ఆరు రూట్లుగా విభజించి ప్రత్యేక బృందాలను నియమించినట్లు తెలిపారు. అనంతరం సీహెచ్‌వో రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పోలియో వ్యాక్సిన్‌ను శీతలీకరణ ప్రమాణాలకు అనుగుణంగా భద్రపరుస్తూ చిన్నారులకు అందించాలని సూచించారు. కార్యక్రమం నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అంగన్‌వాడీ సూపర్వైజర్ జయమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలంతా వైద్య సిబ్బందితో సమన్వయంగా పనిచేసి కార్యక్రమ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్వైజర్లు భారతి, రెడ్డమ్మ, ఫార్మసీ ఆఫీసర్ జైప్రకాశ్, హెల్త్ అసిస్టెంట్లు ముస్తఫా, సూర్యనారాయణ రెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోడూరు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి

### – ఆర్టీసీ డిపో మేనేజర్‌కు సీపీఐ నాయకుల వినతి



**హిందూపురం (మనం న్యూస్), జూన్ 18:** చిలమత్తూరు మండలం కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యం పునరుద్ధరించాలని కోరుతూ సీపీఐ నాయకులు హిందూపురం ఆర్టీసీ డిపో మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ హిందూపురం తాలూకా కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరిసర గ్రామాలకు చెందిన వందలాది మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారని తెలిపారు. మధురేపల్లి – చిన్నపరెడ్డిపల్లి – కోట్లపల్లి – కోడూరు రూట్‌తో పాటు, కంబాలపల్లి – కనిశెట్టిపల్లి – వడ్డిపల్లి – నలరాళ్లపల్లి – తుమ్మలకుంట మీదుగా కోడూరు తోట వరకు ఉన్న గ్రామాల విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు రాకపోకలు సాగిస్తున్నారని చెప్పారు. గత ఐదేళ్లకు పైగా ఈ ప్రాంతంలో బస్సు సర్వీస్ కొనసాగిందని, అయితే మధురేపల్లి గ్రామానికి వెళ్లే రహదారి దెబ్బతిన్న కారణంగా ఏడాది క్రితం బస్సు సర్వీస్‌ను నిలిపివేశారని తెలిపారు. ప్రస్తుతం రహదారి పరిస్థితులు మెరుగుపడిన నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం బస్సు సర్వీస్‌ను యథావిధిగా పునరుద్ధరించాలని కోరారు. బస్సు సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి విద్యకు ఆటంకం కలగకుండా తక్షణమే బస్సు నడిపేందుకు చర్యలు తీసుకోవాలని డిపో మేనేజర్‌ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తాలూకా సహాయ కార్యదర్శి మారుతిరెడ్డి, కార్యవర్గ సభ్యులు సమీవుల్లా, సురేష్, శ్రీనివాసులు, రహమతుల్లా, సీపీఐ నాయకులు జిలాన్, మహమ్మద్ వలి పాల్గొన్నారు.

## ట్రైనింగ్ నీడ్స్ అనాలసిస్‌పై పంచాయతీ సిబ్బందికి శిక్షణ



**నల్లచెరువు, జూన్ 18: మనం న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పంచాయతీ అభివృద్ధి అధికారులు, డిజిటల్ అసిస్టెంట్లకు "ట్రైనింగ్ నీడ్స్ అనాలసిస్ అంశంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో సేవల నాణ్యతను మెరుగుపరచడంతో పాటు సిబ్బంది సామర్థ్యాలను పెంపొందించేందుకు శిక్షణ అవసరాలను గుర్తించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఉద్యోగులు తమ విధుల నిర్వహణలో ఎదుర్కొంటున్న సవాళ్లు, అవసరమైన నైపుణ్యాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే ప్రభుత్వ పథకాల అమలు, డిజిటల్ సేవల నిర్వహణ, ప్రజలకు మెరుగైన సేవలందించడంలో శిక్షణ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. సిబ్బంది తమ పనితీరును మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీఓ అశోక్ కుమార్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీఓ బాబూరావు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ అఖిల్, కంప్యూటర్ ఆపరేటర్ మొహమ్మద్, పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌లో భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలు పాటించండి

### - జాయింట్ కలెక్టర్ భరద్వాజ్



**హిందూపురం (మనంన్యూస్) జూన్ 18 :** ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం పురోగతిని పరిశీలించేందుకు హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గంలో గురువారం ఎన్నికల నమోదు అధికారి -- జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పోలింగ్ కేంద్రాల పరిధిలో నిర్వహిస్తున్న సర్ ఎన్యుమరేషన్ ప్రక్రియను పరిశీలించి, ఇంటింటి సర్వే నిర్వహణ, ఎన్యుమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ, ధృవీకరణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. బూత్ లెవల్ అధికారులు చేపడుతున్న పనితీరును పరిశీలించి, ఓటర్ల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. అనంతరం ఏ ఈ ఆర్ ఓ లు సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించి సర్ కార్యక్రమ పురోగతి,



ఫారమ్‌ల సేకరణ, యాప్‌లో డేటా నమోదు, ఫీల్డ్ స్థాయిలో ఎదురవుతున్న సమస్యలు మరియు వాటి పరిష్కారాలపై వివరాలు తెలుసుకున్నారు. సూపర్‌వైజర్లు ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ బిఎల్వోలకు అవసరమైన సూచనలు, సలహాలు అందించడంతో పాటు ఫీల్డ్‌లో ఎదురయ్యే సమస్యలను సకాలంలో గుర్తించి పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అలాగే భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రతి అర్హ ఓటరిని చేరుకొని కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం తహసీల్దార్ జి. వెంకటేష్ , లేపాక్షి తహసీల్దార్ జి సౌజన్య లక్ష్మి , చిలమత్తూరు తహసీల్దార్ ఎ.పి. లక్ష్మీనారాయణ , మున్సిపల్ కమిషనర్ వి మల్లికార్జున, ఎంపీడీవో కె.దామోదరమ్మ , ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ మహేష్ , 157- హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని సూపర్‌వైజర్లు, ఎన్నికల సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో అవినీతిపై చర్యలు తీసుకోవాలి

**శింగనమల జూన్ 18 మనం న్యూస్ :** మినీ గోకులం షెడ్లలో జరిగిన అవినీతి అధికారులను తక్షణమే శిక్షించి నగదును రికవరీ చేయాలి ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవినీతిని ఫీల్డ్ అసిస్టెంట్ లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి చిన్నప్ప యాదవ్ డిమాండ్ చేశారు. సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో సింగనమల ఎంపీడీవో కార్యాలయం దగ్గర ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవినీతిపైన సిపిఐ మండల కార్యదర్శి మధు యాదవ్ అధ్యక్షతన నిరసన తదనంతరం వినీతపత్రం ఎంపీడీవో కి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ సింగనమల మండల వ్యాప్తంగా దాదాపుగా రెండు విడుదతలలో 224 మినీ గూగుల్ షెడ్లు పూర్తి అయినాయని వాటికి బిల్లులు మంజూరు చేశామని ఉపాధి హామీ అధికారులు అధికారులు చెప్పడం జరుగుతున్నది కానీ వాటిలో 50% కూడా నిర్మాణం లేకున్నా పేమెంట్ అక్రమంగా చేయడం జరిగింది, మినీ షెడ్లు కట్టుకోకుండా ఉన్న కూడా బిల్లులు చేయడం జరిగింది. తక్షణమే మినీ గోకుల షెడ్ల పైన ఎంక్వయిరీ వేసి అవినీతినివెలికి తీసి కట్టుకోకుండా పేమెంట్ తీసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి వాటిలో అక్రమాలకు పాల్పడిన ఉపాధి హామీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి మరియు ఉపాధి హామీ పథకంలో చాలా అక్రమాలు జరుగుతున్నాయి ఉపాధి హామీ పథకం వర్క్ ఫ్రం హోం లాగా అయింది పనికి పోకుండా మస్టర్లు హాజరు



వెయ్యడం ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ చేతివాటం ప్రదర్శించి ఇష్టానుసారంగా అవినీతికి అక్రమాలకు పాల్పడుతున్నారు. ఫేక్ వ్యాపులతో వీడియో కాల్ ద్వారా హాజరు వేసి లక్షల రూపాయల అక్రమాలకు పాల్పడుతున్నారు. వాటిని కూడా క్షుణ్ణంగా ఎంక్వయిరీ చేసి అవినీతికి పాల్పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్ పైన కఠిన చర్యలు తీసుకోవాలి ఉపాధి పథకం నిర్వీర్యం కాకుండా ఎవరైతే పనికి పోతారో వాళ్లకు మాత్రమే కూలీలు రేట్లు చెల్లించాలని సిపిఐ పార్టీ ద్వారా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి చేనేత మధు చికెన్ భాష వ్యవసాయానికి సంఘం మండల అధ్యక్షులు మునిస్వామి సీపీఐ నాయకులు రామ్ సుబ్బారెడ్డి, ఆదినారాయణ, నాగరాజు, కోనప్ప, అనుమప్ప, లక్ష్మయ్య, గోవిందు, ఆదినారాయణ, మసూద్ వలి, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వేసవిబడి విద్యార్థులకు 19 ఏళ్లుగా యోగా శిక్షణా తరగతులు





**హిందూపురం (మనంన్యూస్) జూన్ 18:** అంతర్జాతీయ యోగ దినోత్సవము ప్రతి యేడాది జూన్ 21 న జరుపుకొంటున్న శుభ సందర్భంగా యావన్మందికీ ముందుస్తు అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుచున్నామని స్థానిక మునిసిపాలిటీ పరిధిలోని త్యాగరాజనగర్ లో గల మార్గదర్శి విద్యానికేతన్ లో నిర్వహిస్తున్న ఉచిత వేసవిబడి నిర్వాహకులు కె.సాయికళ – కె. మాళప్ప దంపతులు పేర్కొన్నారు. యోగ ప్రాముఖ్యత గురించి ఉచిత వేసవిబడిలో చదివిన విద్యార్థులకు 19 యేళ్ల క్రితమే యోగ శిక్షకుల ద్వారా శిక్షణ ఇస్తూ విద్యార్థులకు ఆరోగ్యపరంగా మానసిక ఉల్లాసముగా శిక్షణా తరగతులు నిర్వహించడం ఇప్పటికీ జరుగుతోందని గురువారం వారొక ప్రకటన విడుదల చేశారు. యోగ అనేది శారీరక, మానసిక, ఆధ్యాత్మిక – ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమైనది. ఇది ఒత్తిడిని తగ్గించడానికి, ఏకాగ్రతను పెంచడానికి మరియు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడానికి సహాయపడుతుంది. యోగా అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదు, ఇది ఒక జీవన విధానం. శారీరక దృఢత్వమునకు యోగాసనాలు ఎంతగనో ఉపయోగ పడుతుందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ చీఫ్ శ్రీశ్రీశ్రీ రవి శంకర్ గురూజీ శిష్య బృందం మాస్టర్ బైరాపురం శ్రీనివాసరెడ్డి, పట్టణంలోని రియాజ్ తదితర పేర్కొన్నారు. యోగా శిక్షకుల ద్వారా ఉచిత వేసవిబడి విద్యార్థులకు ప్రతి యేడాది యోగ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతున్నాయని యోగా మాస్టర్లు శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఈ నెల 21న ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్న శుభవేళ ఉచిత వేసవిబడిలో శిక్షణ పొందిన పూర్వ విద్యార్థులకు ఇదొక శుభ పరిణామంగా భావిస్తున్నామన్నారు. ఇటువంటి యోగా తరగతులు మునుముందు కూడా ఉచిత వేసవిబడి విద్యార్థులకు శిక్షణ నిర్వహించడం జరుగుతుందని ఈ శుభ సందర్భంగా తెలియజేస్తున్నామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా జరుగు యోగ శిక్షణ కార్యక్రమములు దిగ్విజయం కావాలని మార్గదర్శి విద్యానికేతన్ ఉచిత వేసవిబడి నిర్వాహకులు కె.సాయికళ – కె . మాళప్ప దంపతులు ఆకాంక్షించారు.





## హిందూపురంలో ఎస్ ఐ ఆర్ ఇంటింటి సర్వే విజయవంతం

**– చౌడేశ్వరి కాలనీలో ఓటరు వివరాల సేకరణకు ప్రజల విశేష సహకారం**

**హిందూపురం (మనం న్యూస్), జూన్ 18:** శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలోని చౌడేశ్వరి కాలనీ పరిధిలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్) కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. గురువారం 40, 48, 49 బూత్‌ల పరిధిలో ఇంటింటి సర్వే నిర్వహించి ఓటర్ల వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా బీఎల్ఓ తో పాటు బీఎల్ఏలు ఆర్. గంగాధర్, ఎస్. కుమార్, టీ. అరుణ్ కుమార్ ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి కుటుంబాన్ని సందర్శించి ఓటరు జాబితాలోని వివరాలను ధృవీకరించడంతో పాటు అవసరమైన సవరణలు, మార్పులు నమోదు చేశారు. సర్వే కార్యక్రమంలో మాజీ స్థానిక కౌన్సిలర్ బి.రామచంద్ర ,నాయకులు నరేంద్ర, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొని సర్వే బృందానికి సహకారం అందించారు. ప్రజలకు ఎస్ఐఆర్ కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించి, ఓటరు జాబితా సక్రమంగా ఉండేందుకు అవసరమైన సమాచారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ బి. రామచంద్ర మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఓటరు తమ వివరాలు ఓటరు జాబితాలో సరిగ్గా నమోదై ఉన్నాయో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని కోరారు. ఇంటింటి సర్వేకు ప్రజలు అందిస్తున్న సహకారం అభినందనీయమని తెలిపారు. అలాగే ఓటర్లందరూ సర్వే బృందాలకు సహకరించి, అవసరమైన పత్రాలు మరియు వివరాలను అందించి తమ పేరు, చిరునామా, కుటుంబ వివరాలు తదితర అంశాలు సక్రమంగా నమోదు అయ్యేలా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## జాతీయ ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన కార్తిక్‌కు ఘన సన్మానం

**గుత్తి, జూన్ 18 ( మనం న్యూస్ ):** గుత్తి మున్సిపాలిటీలో కంపాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్న సుంకన్న కుమారుడు కార్తిక్ జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక కావడం పట్ల మున్సిపల్ కమిషనర్ బి. జబ్బార్ మియా అభినందనలు తెలిపారు. జార్ఖండ్‌లో జరగనున్న జాతీయ ఫుట్‌బాల్ పోటీలకు కార్తిక్ ఎంపిక కావడం గుత్తి పట్టణానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గుత్తి ఎంఎస్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన యోగా శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్, వివిధ క్రీడా పోటీలకు సిద్ధమవుతున్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు తమకు శిక్షణ అందిస్తున్న గురువుల పట్ల గౌరవ భావం కలిగి ఉండాలని, వారి సూచనలు, సలహాలను పాటిస్తూ ముందుకు సాగాలని సూచించారు. గురువులు, తల్లిదండ్రులు అందించిన ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడి సాధన చేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని చెప్పారు. మున్సిపల్ కార్మికుడి కుమారుడైన కార్తిక్ పట్టుదలతో సాధన చేసి, కోచ్‌లు మరియు తల్లిదండ్రుల సహకారంతో గుత్తి పేరు జాతీయ స్థాయిలో నిలబెట్టాడని కొనియాడారు. కార్తిక్ విజయాన్ని ఇతర విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాంబాబు, యోగా గురువులు కృష్ణయ్య, రామకృష్ణ, జయరంగారెడ్డి, గుత్తి కోట సమితి ప్రతినిధి విజయభాస్కర్, థాయ్ క్వాండో మాస్టర్ సాయి, డ్యాన్స్ మాస్టర్లు రాజేష్, ప్రియాంక, ఫుట్‌బాల్ కోచ్‌లు ప్రసాద్, దాదా ఖలందర్, ఆర్‌కే యోగా విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు గోపాల్, నజీర్, డోలక్ కళాకారుడు షఫీ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## వైసీపీ నాయకుల దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నాం

**– మండల పార్టీ అధ్యక్షుడు గోరంట్ల మారుతి నాయుడు**

**శింగనమల జూన్ 18 మనం న్యూస్**

శింగనమలలో నియోజకవర్గ ఎస్ఐఆర్ పరిశీలకు డేగల కృష్ణమూర్తి, పార్లమెంట్ అధికార ప్రతినిధి అనిల్ కుమార్, ఆయకట్టు ప్రెసిడెంట్ జి సత్యనారాయణ, గార్లదిన్నె మండల పార్టీ అధ్యక్షులు పాండు, యం. ఆదినారాయణ ఎపి నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా కొందరు వైసీపీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. వాస్తవాలను వక్రీకరించి రాజకీయ లబ్ధి పొందాలనే ఉద్దేశంతో చేస్తున్న ఈ దుష్ప్రచారాలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొంటున్నాను. వైసిపి నాయకులు అధికారం కోల్పోయిన ఇక బుద్ధి రాలేదని ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరిని ఏ విధంగా మాట్లాడాలో నేర్చుకోవాలన్నారు. గ్రామ సచివాలయాలు ఎవరబ్బా సొమ్ముతో కట్టినవి కాదు ప్రజల ఆస్తి ప్రభుత్వ కార్యాలయాలు భారత పౌరులందరికి తెలుసుకోవాలని మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, లేనివి జరిగినట్లు అసత్య ఆరోపణలు మానుకోవాలని అన్నారు.



## కూటమి రెండేళ్ల పాలనపై కదిరిలో ఘనంగా విజయోత్సవ సభ

**– ముఖ్య అధితిగా పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**
**– భారీ ఎత్తున పాల్గొన్న నియోజకవర్గ టీడీపీ సైన్యం**



**కదిరి, జూన్ 8 మనంన్యూస్:** కూటమి ప్రభుత్వం కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణంలోని ఇంపీరియల్ గార్డెన్ కళ్యాణ మండపంలో రెండేళ్ల కాలంలో ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తీరును ఆకాంక్షిస్తూ కూటమి సభ ఏర్పాటు చేసి ప్రజల ఆశీర్వాదం గురువారం ప్రజలకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాని మోదీ సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందని తెలిపిన ఎమ్మెల్యే పెన్షన్ల పెంపు, వ్యవసాయ రంగ బలోపేతం, మహిళా సాధికారిక, యువతకు ఉపాధి, రహదారుల నిర్మాణం, విద్యా వైద్యం అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిన కూటమి ప్రభుత్వం పోలవరం పనులు వేగవంతం' గ్రామీణాభివృద్ధికి పెద్దపీట' పారదర్శక పాలనతో కూటమి ప్రభుత్వ విజయాలకు నిదర్శనం ఎడారి జిల్లాకు కృష్ణా జలాలు తీసుకురావడంలో తెలుగుదేశం పార్టీ చారిత్రాత్మక నిర్ణయం గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని, అంతేకాకుండా కదిరి పట్టణ అభివృద్ధికి తన జీవితాన్ని త్యాగం చేస్తానని పట్టణంలోని ప్రజా సమస్యలను దగ్గరుండి పరిష్కరిస్తానని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త పనిచేసే ఓటర్ వెరిఫికేషన్ సర్ కార్యక్రమానికి గ్రామ కార్యదర్శిలు, గ్రామ టిడిపి నేతలు కార్యకర్తలు కలిసి పనిచేసి ఓటర్ వెరిఫికేషన్ పూర్తిచేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. గత ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం కంటే రాజకీయ కక్ష సాధింపులకే ప్రాధాన్యత ఇచ్చారని వైసీపీ ప కదిరి నియోజవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల కన్వీనర్లు, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, బిజెపి యువమోర్చా నాయకులు మిట్ట వంశీకృష్ణ,స్వచ్ఛ్ ఆంధ్ర కమిషన్ సభ్యురాలు పర్వీన్ భాను, నియోజకవర్గ అబ్జర్వర్ నాయుడు, పట్టణ మాజీ కౌన్సిలర్లు తదితరులు విజయోత్సవ సభలో పెద్ద ఎత్తున పాల్గొన్న కూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## అక్రమ మద్యం నిల్వలపై ఎక్సైజ్ శాఖ దాడులు : ఇద్దరు అరెస్ట్

**- 15 మద్యం బాటిళ్లు స్వాధీనం**

**గుత్తి, జూన్ 18 ( మనం న్యూస్ ) :** గుత్తి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు అక్రమ మద్యం నిల్వలు, విక్రయాలపై చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 15 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతపురం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఎస్‌కేడీవీ ప్రసాద్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి బి. రామమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గుత్తి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా యాడికి మండలం గుడిపాడు గ్రామానికి చెందిన డి. కంబగిరి స్వామిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 8 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే గుత్తి మండలం బేతపల్లి గ్రామానికి చెందిన కాయల నాగరత్నను అరెస్ట్ చేసి ఆమె వద్ద నుంచి 7 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. అక్రమ మద్యం విక్రయాలు, కల్తీ మద్యం తయారీ, రవాణా మరియు ఇతర ఎక్సైజ్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. అక్రమ మద్యం విక్రయాలు లేదా ఇతర ఎక్సైజ్ నేరాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలు అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.





## విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ధైర్యంతో జీవితం కొనసాగించాలి

**– విద్యార్థినులకు చట్టాలపై అవగాహన కల్పించిన ఎస్సై దిలీప్ కుమార్**

**తనకల్లు, జూన్ 18 మనంన్యూస్:** మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ )లో గురువారం విద్యార్థినుల భద్రత, విద్యా ప్రాముఖ్యత, వ్యక్తిత్వ వికాసం, చట్టాలపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కదిరి డీఎస్పీ శివనారాయణ స్వామి, తనకల్లు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ దిలీప్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న డీఎస్పీ శివనారాయణ స్వామి విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్య అనేది జీవితాన్ని మార్చే శక్తివంతమైన ఆయుధమని, ప్రతి విద్యార్థిని తన జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించడానికి కృషి చేయాలని సూచించారు. నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తని, క్రమశిక్షణ, కష్టపడి పనిచేసే తత్వం మరియు మంచి నడవడిక ద్వారా జీవితంలో అత్యున్నత స్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ అంశంపై సమగ్ర అవగాహన కల్పించారు. మంచి స్పర్శ, చెడు స్పర్శ మధ్య తేడాను వివరించి, ఎవరైనా వ్యక్తి అనుచితంగా ప్రవర్తించినా, అసౌకర్యంగా తాకినా లేదా భయపెట్టే విధంగా వ్యవహరించినా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, వార్డెన్లు లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. విద్యార్థినులు తమ హక్కులు, భద్రత, చట్టపరమైన రక్షణ గురించి తెలుసుకొని ఉండాలని సూచించారు. విద్యార్థినులు మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియాను వినియోగించే సమయంలో అపరిచిత వ్యక్తులతో స్నేహాలు చేయకూడదని, వ్యక్తిగత వివరాలు, ఫోటోలు లేదా



వీడియోలను నిర్లక్ష్యంగా పంచుకోవద్దని హెచ్చరించారు. సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ప్రేరణాత్మక సందేశాలు అందించిన డీఎస్పీ, జీవితంలో ఎదురయ్యే ఇబ్బందులను ధైర్యంగా ఎదుర్కొని విద్య, క్రీడలు మరియు ఇతర రంగాల్లో రాణించాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు పెద్దలను గౌరవించడం ద్వారా మంచి వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా తనకల్లు ఎస్ఐ శ్రీ దిలీప్ కుమార్ గారు మాట్లాడుతూ, విద్యార్థినుల భద్రతకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఎటువంటి వేధింపులు, సమస్యలు లేదా అనుమానాస్పద సంఘటనలు ఎదురైనా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 112 సహాయ సేవలను వినియోగించుకోవచ్చని వివరించారు. చివరగా విద్యార్థినులు విద్యపై దృష్టి సారించి, మంచి పౌరులుగా ఎదిగి సమాజానికి ఆదర్శంగా నిలవాలని అధికారులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హామీదబీ, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మపల్లిలో బర్తాన్ బ్యాంక్ శాఖ ప్రారంభం

**–జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా ప్రారంభోత్సవం**

**–గ్రామీణ ప్రాంతాలకు చేరువలో బ్యాంకింగ్ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**

**– చిన్న వ్యాపారులు, రైతుల ఆర్థికాభివృద్ధికి బ్యాంకులు దోహదం చేస్తాయి : పరిటాల సునీత**

**శ్రీ సత్య సాయి జిల్లా జూన్ 18మనం న్యూస్ :** రామగిరి మండలం ముత్యాలమ్మపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బర్తాన్ బ్యాంక్ శాఖను శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, టీడీపీ రాష్ట్ర నాయకులు పరిటాల శ్రీరామ్ గురువారం ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి శాఖను ప్రారంభించిన అనంతరం వారు బ్యాంకు సేవలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువ కావడం అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. రైతులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, యువత బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. వినియోగదారులకు పారదర్శకంగా, నాణ్యమైన సేవలు అందించాలని బ్యాంకు నిర్వాహకులకు సూచించారు. ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సదుపాయాల విస్తరణ ప్రభుత్వ అభివృద్ధి లక్ష్యాలకు నిదర్శనమని పేర్కొన్నారు. రైతులు, చిన్న వ్యాపారులు బ్యాంకుల ద్వారా లభించే రుణాలు, ఆర్థిక సేవలను వినియోగించుకుని తమ జీవనోపాధిని మరింత మెరుగుపర్చుకోవాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్, డీఆర్‌డీఏ పీడీ నరసయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, బ్యాంకు సిబ్బంది, గ్రామ పెద్దలు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.









# గురుకులంలో కలెక్టరం, ఎమ్మెల్యే సందడి

**– ఒక చేత్తో పుస్తకం.. మరో చేత్తో మొక్క**

**– విద్యార్థినుల భవిష్యత్తుకు జ్ఞాన దీపం.. ప్రకృతికి పచ్చని బహుమతి**

**– నసనకోట గురుకుల పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎమ్మెల్యే పరిటాల సునీత**

**శ్రీ సత్యసాయి జిల్లా జూన్ 18 మనం న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం నసనకోటలోని మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో గురువారం పుస్తకాల పంపిణీ, మొక్కల నాటడం కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సంయుక్తంగా హాజరై విద్యార్థినులకు ఉచిత పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి పర్యావరణ స్పృహతో మొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాలలోని విద్యా ప్రమాణాలు, వసతి సౌకర్యాలను పరిశీలించిన కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని ఉన్నత స్థాయికి చేర్చేలా కృషి చేయాలని సూచించారు. పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.
ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ గురుకుల విద్యాసంస్థల్లో చదువుతున్న బాలికలకు ప్రభుత్వం మెరుగైన సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. విద్యార్థినులు విద్యను ఆయుధంగా చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రాజేంద్ర కుమార్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# కళాకారిణి కన్నీటి గాథ.. దాతలు చేయూతనివ్వాలి

**– రంగస్థలంపై చప్పట్లు.. జీవితంలో కష్టాలు..గుండె ఆపరేషన్‌తో ఉపాధి కోల్పోయిన నటి**

**– ముగ్గురు పిల్లల భవిష్యత్తు కోసం పోరాడుతున్న తల్లి..వేదికపై మెరిసిన నటి.. ఇప్పుడు ఆర్థిక సాయం కోసం ఎదురుచూపు**

**– కళాకారుల సంక్షేమానికి కళాభిమానులు ముందుకు రావాలి**

**గోరంట్ల జూన్ 18మనం న్యూస్ :** కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన యువ రంగస్థల కళాకారిణి సాయి కృష్ణవేణి ప్రస్తుతం అత్యంత దయనీయ పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారు. ఒకప్పుడు రంగస్థలంపై తన అద్భుత నటనతో ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్న ఆమె, నేడు అనారోగ్యంతో మంచానికే పరిమితమై కుటుంబ పోషణ కోసం దాతల సహాయం కోరాల్సిన పరిస్థితి ఏర్పడింది.ప్రముఖ కళాకారిణి భ్రమరాంబ కుమార్తె అయిన సాయి కృష్ణవేణి గత రెండు సంవత్సరాలుగా చింతామణి, రాధ, సత్యవతి, సత్యభామ వంటి అనేక పాత్రలను పోషించి కళాభిమానుల మన్ననలు పొందారు. భర్త మృతితో కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోయిన ఆమె, ముగ్గురు చిన్నారుల భవిష్యత్తు కోసం నాటక రంగాన్నే జీవనాధారంగా చేసుకుని కష్టపడుతూ జీవనం సాగించారు.అయితే విధి ఆమె జీవితాన్ని ఒక్కసారిగా తలకిందులు చేసింది. ఓ నాటక ప్రదర్శనలో నటిస్తుండగా అకస్మాత్తుగా వేదికపైనే కుప్పకూలిపోయారు. అనంతరం నిర్వహించిన వైద్య పరీక్షల్లో గుండెలో రంధ్రం ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. వెంటనే శస్త్రచికిత్స చేయకపోతే ప్రాణాపాయం తప్పదని హెచ్చరించడంతో అప్పులు చేసి గుండె ఆపరేషన్ చేయించుకున్నారు. ఆపరేషన్ అనంతరం ఆరోగ్యం పూర్తిగా కోలుకోకపోవడంతో ప్రస్తుతం ఆమె నాటక ప్రదర్శనలకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దీంతో కుటుంబానికి ఆదాయం పూర్తిగా నిలిచిపోయింది. ఒకవైపు మందుల ఖర్చులు, మరోవైపు అప్పుల భారం, పిల్లల చదువుల వ్యయం కుటుంబాన్ని తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టాయి. రోజువారీ అవసరాలు తీర్చుకోవడమే భారంగా మారింది. ఒకప్పుడు కళతో ప్రేక్షకులను అలరించిన కళాకారిణి నేడు జీవన పోరాటంలో సహాయం కోసం ఎదురుచూడాల్సి రావడం కళారంగ వర్గాలను కలచివేస్తోంది. ఈ నేపథ్యంలో కళాకారులు, దాతలు, కళాభిమానులు తమ వంతు ఆర్థిక సహాయం అందించి సాయి కృష్ణవేణి కుటుంబానికి అండగా నిలవాలని ఆంధ్రప్రదేశ్ కళాకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. సంకుల మహాలింగప్ప విజ్ఞప్తి చేశారు.





సహాయం చేయదలిచిన వారి కోసం
బ్యాంక్ వివరాలు
ఖాతాదారురాలి పేరు: అవేట సాయి కృష్ణవేణి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రొద్దుటూరు శాఖ
ఖాతా నంబర్: 42819411307
ఐఎఫ్ఎస్‌సీ కోడ్ ఎస్బిఐ యన్ 0001609

ఒక చిన్న చేయూత... ఓ కళాకారిణి కుటుంబానికి పెద్ద భరోసా. మానవత్వంతో ముందుకు వచ్చి సాయి కృష్ణవేణి కుటుంబాన్ని ఆదుకోవాలి" అని కళాకారుల సంక్షేమ సంఘం పిలుపునిచ్చింది.

# గుమ్మనూరు జయరాం వ్యాఖ్యలను ఖండించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**గుత్తి, జూన్ 18 ( మనం న్యూస్ ) :** గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఇటీవల చేసిన వ్యాఖ్యలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన కూటమి ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై నిరాధార ఆరోపణలు చేస్తోందని విమర్శించారు.
ఐదేళ్ల పాటు మంత్రి పదవిని అనుభవించిన గుమ్మనూరు జయరాం, అదే నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై విమర్శలు చేయడం రాజకీయ అవకాశవాదానికి నిదర్శనమని పేర్కొన్నారు. మంత్రి పదవి ఇచ్చినప్పుడు జగన్ మంచి నాయకుడిగా కనిపించి, పదవి కోల్పోయిన తర్వాత వెన్నుపోటుదారుడిగా విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. బీసీ, వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన గుమ్మనూరు జయరాంకు రాజకీయంగా ఉన్నత స్థానం కల్పించి మంత్రి పదవి ఇచ్చిన నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డేనని గుర్తు చేశారు. అలాంటి నాయకుడిని విమర్శించే ముందు గతాన్ని గుర్తు చేసుకోవాలని సూచించారు. బీసీలపై ప్రేమ ఉంటే అది మాటల్లో కాకుండా చేతల్లో కనిపించాలని పేర్కొన్నారు. గుంతకల్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్, ఎంపీపీ, జడ్పీటీసీ, ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ తదితర కీలక పదవుల్లో బీసీలకు ప్రాధాన్యత



కల్పించారని గుర్తు చేశారు. నైరుతి రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను కూడా వారు ఖండించారు. రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిగత విమర్శలకు దిగడం బలహీన నాయకత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. పార్టీ అంతర్గతంగా జరిగిన ఒక చిన్న సంఘటనను వక్రీకరించి బీసీలను అవమానించారని ప్రచారం చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని ఆరోపించారు. ఇటీవల నిర్వహించిన "వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమానికి వేలాదిమంది ప్రజలు స్వచ్ఛందంగా హాజరుకావడాన్ని ఓర్వలేకనే అధికార పార్టీ నేతలు ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రశ్నించిన వారికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికార పార్టీపై ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు ఎండీఆర్ ఖలీల్, మండల అధ్యక్షుడు పి. రాము, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు రంగనాయకులు, రైతు విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు బాబురావు యాదవ్, టీకే తిమ్మప్ప, హనుమంతు, బీకే రంగస్వామి, కసాపురం తిక్కస్వామి, ఎంఎం రేహమాన్, వెంకటేష్, నూర్ నిజామి, డ్యామ్ వాలి, అశోక్, నాగప్ప, కసాపురం వెంకటరాముడు, అబ్దుల్ బాసిత్, మణికంఠ, సూర్య తదితరులు పాల్గొన్నారు.